జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏరియా/ఇన్‌ఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 3 మార్చి 2026 | సంపుటి : 1 | సంచిక : 61 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## నేడు కలెక్టర్ల సదస్సు

- ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమమే ప్రధాన ఎజెండా
- జనగణన--2027 నిర్వహణ, భూసేకరణ అంశాలు
- ఐఏఎస్‌ల పనితీరును ప్రత్యేకంగా సమీక్షించనున్న సీఎం


హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్లతో సదస్సు నిర్వహించనున్నారు. సచివాలయంలోని ఏడో అంతస్తులో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6 వరకు సుదీర్ఘంగా ఈ సమావేశం జరగనుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు స్వాగతోపన్యాసంతో సదస్సు ప్రారంభం కానుంది. అనంతరం 9.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జనగణన--2027 తొలి విడత కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 మధ్య చేపట్టే రాష్ట్రంలో గృహాల గణన నిర్వహణపై రాష్ట్ర జనగణన అధికారి కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసిన 34 ప్రశ్నలతో గృహాల - మిగతా 2లో

# గులాంగిరీ చేయొద్దు

## డీసీసీ అధ్యక్షులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ

- ప్రజల కోణంలో పని చేయండి.. పార్టీని ప్రజల మధ్యకు తీసుకెళ్లండి
- మీరే సుప్రీం..భవిష్యత్తులో మీరే మంచి నాయకులు అవుతారు
- పదవిని దుర్వినియోగం చేయొద్దు.. మీరు నిలబడండి.. పార్టీని నిలబెట్టండి
- ప్రధాని మోదీ అమెరికా గుప్పిట్లోకి వెళ్లిపోయారన్న రాహుల్
- ఎలాగైనా అధికారంలో ఉండాలనేదే బీజేపీ విధానమని విమర్శ
- అన్నీ ప్రజలకు వివరించాలని, పార్టీపై విశ్వాసం కలిగించాలని పిలుపు



హైదరాబాద్

జిల్లా కాంగ్రెస్ (డీసీసీ) అధ్యక్షులే భవిష్యత్తులో మంచి నాయకులు అవుతారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులుగా అయ్యే అవకాశం కూడా వస్తుందని అన్నారు. డీసీసీల అధ్యక్షులు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, ఎవరికీ గులాంగిరీ చేయొద్దని, పార్టీకి కళ్లు, చెవులు మీరేనని స్పష్టం చేశారు. సాధారణంగా (సింపుల్‌గా) ఉంటూ ప్రజల్లోకి వెళ్లాలని, ప్రజల్లో పార్టీని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. దేహీ అంటే పదవులు రావని, డీసీసీ అధ్యక్షుల కార్యాచరణ పదవులే పరమావధిగా ఉండకూడదని, ప్రజల కోణంలో ఉండాలని సూచించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసాన్ని కలిగించేలా పని చేయాలని, పార్టీకి ప్రజల్లో మంచి పేరు తేవాలని కోరారు. - మిగతా 2లో



## భారత్‌కు 2.6 బిలియన్ డాలర్ల యురేనియం

- సోమవారం ఢిల్లీలో కెనడా ప్రధాని మార్క్ కార్నీతో మోదీ
- అరుదైన ఖనిజాల దిగుమతి.. భారత్, కెనడా మధ్య కుదిరిన ఒప్పందాలు
- త్వరలో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఖరారు..
- ఇరుదేశాల ప్రధానులు నరేంద్ర మోదీ, మార్క్ కార్నీ భేటీ
- ద్వైపాక్షిక వార్షిక వాణిజ్యాన్ని నాలుగేళ్లలో 50 బిలియన్ డాలర్లకు చేర్చాలని నిర్ణయం

## ఇస్రో ప్రయోగాలకు 3 నెలల పాటు బ్రేక్!

- వరుసగా రెండు పీఎస్ఎల్‌వీ ప్రయోగాలు విఫలం
- రెండింటికీ మూడో దశలోనే లెత్తిన సాంకేతిక లోపం
- దీనిపై విచారణకు కమిటీ వేసిన కేంద్రం
- షార్‌లో విచారిస్తున్న కమిటీ






# యుద్ధం తీవ్రరూపం

## గల్ఫ్‌లోని చమురు శుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్న ఇరాన్

- సౌదీలోని అతి పెద్ద కేంద్రంపై దాడి - తాత్కాలికంగా మూసివేత
- ఎల్ఎన్‌జీ ఉత్పత్తిని నిలిపేసిన ఖతార్ ఎనర్జీ
- నెతన్యాహు ఇంటిపై దాడి చేశాం: ఇరాన్
- తప్పుడు వార్తలు: ఇజ్రాయెల్
- గాయపడిన ఖమేనీ సతీమణి మృతి
- యుద్ధంలోకి మిలిటెంట్ గ్రూపులు
- చమురు నౌకపై దాడిలో భారతీయుడి మృతి
- ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపిస్తున్న అమెరికా, ఇజ్రాయెల్
- నతాంజ్ అణు కేంద్రంపై దాడి!
- భగ్గుమన్న చమురు ధరలు

దుబాయ్

అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రరూపం దాలుస్తోంది. మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తోంది. సోమవారం అనేక ప్రాంతాల్లో దాడులు కొనసాగాయి. ఇరాన్‌కు మద్దతుగా మిలిటెంట్ గ్రూపులూ రంగంలోకి దిగడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఇరాన్ ఆయుధాగారాలను అమెరికా-ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంటుండగా.. గల్ఫ్ దేశాల్లోని చమురు శుద్ధి కేంద్రాలపై ఇరాన్ దాడులకు దిగుతోంది. హర్మూజ్ జల సంధిలో చమురు నౌకలపైనా ఇరాన్ దాడులకు దిగుతోంది. ఈ మార్గం మీదుగానే ప్రపంచానికి 20శాతం చమురు రవాణా అవుతోంది. ఈ దాడులవల్ల ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు సంధికి ఇప్పట్లో అవకాశాలు కనిపించడం లేదు. చర్చలకు సిద్ధమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించినా ఇరాన్ ససేమిరా అంది. యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా వేల మంది విమాన ప్రయాణికులు చిక్కుకుపోయారు. తాము ఇరాన్‌తోపాటు గల్ఫ్ దేశాలతో మాట్లాడుతున్నామని రష్యా వెల్లడించింది. చర్చలు జరుగుతుండగానే అమెరికా దాడులు చేయడం తమను అసంతృప్తికి గురిచేసిందని వ్యాఖ్యానించింది. యుద్ధంలో అమెరికాతో కలిసి పని చేసేందుకు సిద్ధమని ఫ్రాన్స్, జర్మనీ ప్రకటించాయి. తమ సైన్యాన్ని పంపించబోమని బ్రిటన్ వెల్లడించింది. ఇరాన్‌ను నిర్ణయాత్మకంగా దెబ్బ తీస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. ఖమేనీపై దాడి జరిగిన సందర్భంగా గాయపడిన - మిగతా 2లో



బహ్రెయిన్, సౌదీ అరేబియాలపై దాడులు ఆ దేశాల సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘిస్తున్నాయి. ఈ ప్రాంతంలో త్వరగా శాంతి, సుస్థిరతలు నెలకొనడం అత్యంత ప్రాధాన్య అంశమని మేము అంగీకరిస్తున్నాం.
'ఎక్స్'లో ప్రధాని మోదీ



పశ్చిమాసియాకు, అమెరికా ప్రజలకు ఇరాన్ తీవ్ర ముప్పుగా పరిణమించింది. పశ్చిమాసియాలో ఉగ్రవాదులకు నిధులను, ఆయుధాలను సరఫరా చేస్తోంది. ఇరాన్‌పై ఆపరేషన్‌లో ఒక విషయం స్పష్టం. ఆ దేశ క్షిపణి సామర్థ్యాన్ని, నౌకాదళాన్ని నాశనం చేయడం, అణ్వాయుధాలు తయారుచేయకుండా అడ్డుకోవడమే మా లక్ష్యం.
ట్రంప్

# గులాంగిరీ చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

వికారాబాద్ జిల్లా అనంతగిరిలోని హరితా రిసార్ట్స్‌లో జరుగుతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సోమవారం ఢిల్లీ నుంచి వచ్చిన రాహుల్ 4 గంటల పాటు వారితో సమావేశమై పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు.

**బీజేపీ ప్రజల గురించి ఆలోచించదు..**

'పార్టీకి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులే సుప్రీం. మీరంతా నా టీమ్. భవిష్యత్తు అంతా మనదే. పార్టీ ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకునే బాధ్యత మీది. గతంలో ఎన్నడూ లేని విధంగా మీకు సర్వాధికారాలు ఇచ్చాం. మీరు పదవిని దుర్వినియోగం చేసుకోవద్దు. ప్రజలతో మమేకం కండి. ఎక్కువ కాలం అధికారంలో ఉన్నది మనమే. మన వల్లనే ప్రజలకు ఎక్కువ లబ్ధి కలిగింది. ఈ విషయంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉంటారు. కానీ మనం ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజల్లోకి వెళుతున్నాం. అప్పుడే రాజకీయాలు చేస్తున్నాం. ప్రత్యర్థి పార్టీ అలా కాదు. కాంగ్రెస్ పార్టీకి ఎలా నష్టం కలిగించాలన్నదే బీజేపీ, మోదీ ఉద్దేశం. ఎలాగైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యం. వాళ్లు ఓట్ల కోసం స్వార్థంతో ఆలోచిస్తారే తప్ప ప్రజల గురించి ఆలోచించరు. ఈ విషయం ప్రజల్లోకి వెళ్లేలా మనం పనిచేయాలి. మీరు నిలబడండి. పార్టీని నిలబెట్టండి..' అని రాహుల్ విజ్ఞప్తి చేశారు.

**ఉన్నోడి వైపు బీజేపీ..లేనోడి వైపు కాంగ్రెస్**

'సామాజిక న్యాయం మన పార్టీ సిద్ధాంతంలోనే ఉంది. జనాభా దామాషా ప్రకారం వనరుల పంపిణీ గురించి చర్చ చేసింది, దేశంలో కులగణన చర్చను ప్రారంభించింది మనమే. ఆ వర్గాల పట్ల మనకు చిత్తశుద్ధి ఉంది. అందుకే తెలంగాణలో బీసీ బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదించుకున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీలు, మైనార్టీల పక్షం వహిస్తున్నాం. దేశంలో రెండే వర్గాలున్నాయి. ఉన్నోడు.. లేనోడు. ఉన్నోడి వైపు బీజేపీ ఉంటే లేనోడి వైపు కాంగ్రెస్ ఉంది. బీజేపీది విభజన సిద్ధాంతం అయితే, మనది ఐక్యతా దృక్పథం. మనది అహింసా వాదం, వారిది మతం కోసం రాజకీయ వాదం. మనది గాంధేయవాదం, వారిది హింసా వాదం. మనం అన్ని మతాలు, కులాల గురించి, వారి సంక్షేమం గురించి ఆలోచిస్తాం. కానీ బీజేపీ అట్టడుగు వర్గాల గురించి ఆలోచన చేయదు.

**శివుడిలా మనం సామాన్యంగా ఉండాలి**

హిందువులు ఆరాధించే శివుడు సామాన్యుడిలా కనిపిస్తాడు. ఆయన లాగానే మనమూ సామాన్యంగానే ఉండాలి. ఆయన అందరికీ తానున్నానని అభయహస్తం ఇస్తాడు. మన పార్టీ గుర్తు కూడా హస్తమే. మనం అందరినీ కలుపుకొని వెళ్లి ప్రజలకు తామున్నామనే అభయం ఇవ్వాలి. ప్రజలను మెప్పించి, వారి సమ్మతితోనే అధికారంలోకి రావాలనేది కాంగ్రెస్ ఆలోచన. అదే మన సిద్ధాంతం. పార్టీలో మహిళలను గౌరవించాలి. వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. కాంగ్రెస్ అంటే శాంతి, అహింస, సత్య వాక్కు. వీటితోనే మనం ప్రజల్లోకి వెళ్ళాలి. బీజేపీ ద్వేషం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ఎలాగైనా అధికారంలోకి రావాలని చూస్తుంది. మనం అప్రమత్తంగా ఉండాలి. బీజేపీ ఆగడాలను అడ్డుకుని దేశాన్ని రక్షించాలి..' అని రాహుల్ చెప్పారు.

**ట్రేడ్ డీల్ పెద్ద కుట్ర**

'అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రధాని మోదీ భయపడుతున్నారు. మోదీ అమెరికాకు లొంగిపోయేందుకు ప్రధాన కారణం ట్రేడ్ డీల్. ఇదో పెద్ద కుట్ర. ఈ కుట్రలో మోదీ అనేక తప్పులు చేశారు. అందుకే దేశాన్ని దారాధత్తం చేసి అమెరికా ముందు మోకరిల్లే పరిస్థితి ఏర్పడింది. కోట్లాది మంది రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి కొందరి ప్రయోజనాల కోసమే పనిచేయడం వెనుక కూడా కుట్ర ఉంది. మోదీ విధానాలతో రూ. 9 లక్షల కోట్ల విలువైన నష్టం దేశ రైతులకు జరుగుతోంది. ఇలాంటి విషయాలన్నీ ప్రజలకు వివరించండి.

**రేవంత్‌రెడ్డి పవర్ ఫుల్ లీడర్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పవర్ ఫుల్ లీడర్. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన ముందుకు తీసుకెళుతున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం ముఖ్యం. పీసీసీ అధ్యక్షుడు కూడా ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళు తున్నారు. అందరూ విభేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేయడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకం కలిగించండి..' అంటూ రాహుల్ దిశానిర్దేశం చేశారు.

**శుభాకాంక్షలు..ఫొటో సెషన్**

డీసీసీ అధ్యక్షులతో సమావేశానికి ముందు వికారాబాద్‌లోని డిగ్రీ కళాశాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉమ్మడి రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో రాహుల్ పాల్గొన్నారు. అందరూ బాగున్నారా అంటూ నేతలను పలకరించారు. అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ నుంచి షబ్బీర్ అలీ, వి.హన్మంతరావు, ఆంధ్రప్రదేశ్ నుంచి మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలీ ఈ సమావేశంలో మాట్లాడారు. అనంతరం డీసీసీ అధ్యక్షులతో సమావేశానికి వెళ్లిన రాహుల్‌గాంధీ అక్కడ వారి కుటుంబసభ్యులను కూడా ఆత్మీయంగా పలకరించారు. వారితో ఫొటోలు దిగారు. డీసీసీ అధ్యక్షుల సమావేశంలో ఆత్రం సుగుణ (ఆసిఫాబాద్), ఇ.వెంకట్రామిరెడ్డి (హనుమకొండ), సంజీవ్ ముదిరాజ్ (మహబూబ్‌నగర్).. రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, పార్టీ సంస్థాగత నిర్మాణం, డీసీసీ అధ్యక్షుల సమస్యలు, పార్టీ, ప్రభుత్వానికి మధ్య సమన్వయం తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఇరు రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు బి. మహేశ్‌కుమార్‌గౌడ్, వైఎస్ షరి?మల, తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, సంగతన్ సృజన్ అభియాన్ ఇన్‌చార్జి చల్లా వంశీచందర్‌రెడ్డి, టీపీసీసీ శిక్షణ విభాగం చైర్మన్ టి.రామ్మోహన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టర్ల సదస్సు




-మొదటిపేజీ తరువాయి

గణన నిర్వహణకు 89వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. భోజన విరామం అనంతరం 1.45 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు, అన్ని శాఖల కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లతో ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించనున్నారు. 2 నుంచి 2.30 గంటల వరకు 'ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక'కార్యక్రమం నిర్వహణపై ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఆధ్వర్యంలో కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్నారు. 2.30 నుంచి 4 గంటల మధ్య 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై పురపాలక, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, వైద్యారోగ్య, విద్య, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో కలెక్టర్లకు సూచనలు జారీ చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుదల కోసం పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల కొనసాగింపుపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ అనుమతుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలను కలెక్టర్లకు నిర్దేశించనున్నారు. నీటిపారుదల, రోడ్లు, భవనాలు, రవాణా, అటవీ, రెవెన్యూ, ఐటీ, పరిశ్రమలు, టీజీఐఐసీ విభాగాల ఉన్నతాధికారులు కలెక్టర్లకు అవగాహన కలి?పంచనున్నారు. చివరకు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు రేవంత్ కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడనున్నారు. జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల కార్యదర్శుల పనితీరును ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించి దిద్దుబాటుకు తీసుకోవాల్సిన చర్యలను నిర్దేశించనున్నట్టు తెలిసింది.

# అమెరికా అధ్యక్షుడికి మోదీ సరెండర్

హైదరాబాద్

'ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో తన పేరుందని బయటకు పొక్కడంతో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాన మంత్రి మోదీ భయపడుతున్నారు. ఆయనకు పూర్తిగా సరెండరయ్యారు. అందుకే అమెరికాకు వ్యతిరేకంగా మోదీ పనిచేయలేని పరిస్థితిలో ఉన్నారు' అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 'దేశ ప్రజలు వాడే వాట్సప్ మొదలుకొని సోషల్ మీడియాలో మాట్లాడుకునే మాటలు, సందేశాలన్నీ ట్రంప్‌నకు చేరుతున్నాయి. మనదేశ డేటాను అమెరికా అధ్యక్షుడికి అప్పగిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడ ఏ యుద్ధం జరిగినా దాని వెనుక అమెరికా ఉంటుంది. పాకిస్థాన్‌కు చైనా మద్దతు తెలుపుతోంది. అమెరికాతో మోదీ దగ్గరగా ఉన్నారనే.. చైనా దురాక్రమణకు పాల్పడింది' అని రాహుల్ అన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మనదేశానికి చెందిన పలు కంపెనీలకు అమెరికాతో సంబంధాలున్నాయని ఆయన తెలిపినట్లు పార్టీవర్గాలు వెల్లడించాయి. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షులకు గత 10 రోజులుగా వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి సోమవారం హాజరైన రాహుల్‌గాంధీ వారితో కలసి మెలసి మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల మధ్య... నేలపై సాధారణ కార్యకర్తలా కూర్చుని మమేకమయ్యారు. రాజకీయాలు, సామాజిక, ఆర్థిక అంశాలు మొదలుకుని దేశ భద్రత తదితర అంశాలపై నాలుగు గంటలకు పైగా మాట్లాడారని కాంగ్రెస్ నేతలు వివరించారు. నేరుగా ప్రసంగం చేసినట్లు కాకుండా మధ్యమధ్యలో డీసీసీ అధ్యక్షులను ప్రశ్నలను అడగమని ప్రోత్సహిస్తూ, ఆయన కూడా ప్రశ్నలు సంధిస్తూ.. సమాధానాలు రాబట్టారు. తన ప్రశ్నలకు సరైన జవాబు చెప్పిన వారిని 'గుడ్' అని మెచ్చుకున్నారని.. తప్పు చెబితే 'ఫెయిల్' అని వెన్నుతట్టారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల సీనియర్ నేతలతో నిర్వహించిన రాజకీయ వ్యవహారాల సమావేశంలోనూ ప్రసంగించారు. రాహుల్ మాట్లాడిన వివిధ అంశాలను పార్టీవర్గాలు వెల్లడించాయి. ఆ వివరాలిలా ఉన్నాయి.

**ఇగోల కన్నా పార్టీ ముఖ్యం**

"అహింస కాంగ్రెస్ విధానం. హింస భాజపా విధానం. ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలనేది భాజపా ఆలోచన. ప్రజలను మెప్పించి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ఆలోచన. కాంగ్రెస్ నాయకులు అహాన్ని పక్కన పెట్టి పార్టీ పటిష్ఠానికి కృషి చేయాలి. ఇగో కన్నా పార్టీ ముఖ్యమనే విధానంతో పనిచేయాలి. ప్రతి డీసీసీ అధ్యక్షుడు మరో 10 మంది నాయకుల్ని తయారుచేయాలి. క్షేత్రస్థాయిలో బాగా పనిచేస్తున్న వారిని డీసీసీ అధ్యక్షులే గుర్తించాలి. పనిచేసే వారికే పదవులు వెతుక్కుంటూ వస్తాయి. మహాత్మాగాంధీకి ఒంటిపై ఒక వస్త్రం తప్ప ఏమీలేవు. కానీ బ్రిటిష్ వారు ఆయన్నేం చేయలేకపోయారు. అలా ఉంటే అధికారం మీవద్దకు వస్తుంది. డీసీసీ అధ్యక్షులంతా జిల్లా కాంగ్రెస్‌కు సుప్రీంలు. మీరంతా నా బృందం. రానున్న రోజులన్నీ మనవే.

**పైరవీలతో పదవులు రావు**

నాయకుల్లో మొత్తం మూడు రకాల వారుంటారు. మొదటి రకం.. పార్టీ బలోపేతానికి బాగా కష్టపడి పనిచేస్తారు.. కానీ ఎన్నికల్లో నేరుగా పోటీకి పెద్దగా ఆసక్తి చూపరు. రెండో రకం.. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తూనే ప్రజల్లో ఉంటూ ఎన్నికల్లో పోటీపడి నెగ్గే బలమైన నాయకులు. మూడోరకం.. వీరికి ప్రజల్లో పెద్దగా బలం ఉండదు. కనీసం కౌన్సిలర్‌గానూ నెగ్గలేరు. కానీ దిల్లీలో లేదా రాష్ట్రస్థాయిలో ముఖ్యనేతలను పట్టుకుని పైరవీలు చేసి ఏదో కీలకమైన పదవిని సంపాదిస్తారు. ఇక నుంచి కాంగ్రెస్‌లో మూడో రకం నేతలకు చోటుండదు. నాయకుడంటే.. అవినీతికి, నేరాలకు దూరంగా ఉండాలి. అవినీతికి పాల్పడే నేతలు ఎప్పటికైనా పట్టుబడి ప్రజల్లో చులకనైపోతారు. అలాగే నేరాలకు పాల్పడే నేతలకు కూడా భవిష్యత్తు ఉండదు. ఎప్పటికైనా వారి దురాగతాలను ప్రజలు గుర్తిస్తారు. ఈ రెండు విషయాలకు దూరంగా ఉంటూ జనంలో పనిచేసేవారికి మాత్రమే కాంగ్రెస్‌లో భవిష్యత్తు ఉంటుంది. దేశంలో కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ.. కులాలన్నీ సమానమే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వంటి వెనుకబడిన వర్గాలను ఎక్కువ గౌరవించాలి. వారిని వెన్నుతట్టి ప్రోత్సహించాలి. దేశంలో కులాల వారీగా జనాభా లెక్కలను సేకరించి బాగా వెనుకబడిన వర్గాలను గుర్తించి అవకాశాలు కల్పించాలి. కాంగ్రెస్ పార్టీ గుర్తు చెయ్యి. అంటే అభయ ముద్ర. ప్రపంచంలోని అన్ని మతాల చిహ్నం కూడా అభయ ముద్రే. అదే మన సిద్ధాంతం.. పార్టీలో మహిళలను గౌరవించి.. ప్రాధాన్యమివ్వాలి. డీసీసీ అధ్యక్షులు పార్టీ బలోపేతం కోసం ప్రజల కోసం పనిచేయాలి. మీ భవిష్యత్ నేను చూసుకుంటా. మీరు బాగా పనిచేస్తే ఏ స్థాయి వరకూ అయినా ఎదిగే అవకాశం ఉంటుంది. ప్రజల సమ్మతితోనే మనం అధికారంలోకి రావాలి" అని రాహుల్‌గాంధీ అన్నట్లు పార్టీవర్గాలు తెలిపాయి.



**ప్రతి నెలా 30 గ్రామాల్లో పర్యటిస్తాం**

ఈ సందర్భంగా పలువురు డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి నెలా 30 గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకం అవుతామని చెప్పారు. డీసీసీ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళతామని, రాబోయే 2 నెలల్లో బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కమిటీల నియామకాలను పూర్తి చేస్తామని చెప్పారు. గ్రామాల్లో రైతు సమస్యలు, ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం, అమెరికా ఒప్పందాలతో జరుగుతున్న నష్టాలపై, గిగ్ వర్కర్ల సమస్యలపై పోరాడతామని అగ్రనేతకు హామీ ఇచ్చారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు ప్రైవేటు బిల్లు పెట్టాలని మాజీ ఎంపీ వీహెచ్ కోరగా రాహుల్ అంగీకరించారు.

**పార్లమెంటులో ప్రశ్నించాలి**

ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రావాలని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, కొందరు నాయకులు రాహుల్‌ను కోరారు. ఏపీలో సీనియర్ నేతలు పార్టీ పటిష్ఠానికి ప్రజల్లో తిరగడం లేదని, దిల్లీలో అధిష్ఠానం వద్దకు మాత్రమే వెళుతున్నారని అక్కడివారు కొందరు రాహుల్‌గాంధీకి చెప్పినట్లు సమాచారం. ఉమ్మడి ఏపీ విభజన చట్టం యూపీఏ హయాంలో తెచ్చినందున అందులో ఏపీకి చేస్తామన్న హామీల అమలుకు సంబంధించి పార్లమెంటులో గట్టిగా ప్రశ్నించాలని ఏపీ నేతలు కోరగా రాహుల్‌గాంధీ సానుకూలంగా స్పందించినట్లు పార్టీవర్గాలు తెలిపాయి.



**రాహుల్‌కి స్వాగతం పలికిన రేవంత్**

శంషాబాద్, న్యూస్‌టుడే: రాష్ట్ర పర్యటన కోసం దిల్లీ నుంచి విమానంలో వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, పార్టీ జాతీయ కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లు సోమవారం ఉదయం 9.10 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై వారు సమీక్షించారు. అనంతరం సీఎంతో కలసి 10 గంటలకు హెలికాప్టర్‌లో వికారాబాద్ బయలుదేరారు. తిరిగి సాయంత్రం రాహుల్‌గాంధీ, వేణుగోపాల్‌లు 5.40 గంటలకు విమానంలో దిల్లీకి వెళ్లారు. ఈసందర్భంగా వారికి రేవంత్ వీడ్కోలు పలికారు.

**మీరు ప్రధాని కావాలన్న రేవంత్.. సరేనన్న రాహుల్**

శిక్షణ శిబిరంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని పదవి చేపట్టడానికి అంగీకారం తెలపాలని పట్టుపట్టడంతో రాహుల్‌గాంధీ సానుకూలంగా స్పందించారని పార్టీవర్గాలు వెల్లడించాయి. దేశం కోసం.. ప్రజలకు సేవ చేసేందుకు మీరు ప్రధాని కావాల్సిందే, ఇది నేను ఒక సీఎంగా అడగడం లేదు, పార్టీ కార్యకర్తగా అడుగుతున్నా.. ఇది కాంగ్రెస్ కార్యకర్తలందరి బలమైన కోరిక అని రేవంత్ అనగా 'ఎస్' అని రాహుల్ తల ఊపుతూ సానుకూలంగా స్పందించారని తెలిపాయి. తాత నెహ్రూ, నానమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ.. ప్రధానిగా పనిచేసిందున ఆ పదవిపై రాహుల్‌గాంధీకి వ్యామోహం లేదు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి సేవ చేయడానికి ప్రధాని పదవి చేపట్టడానికి తప్పకుండా అంగీకరించాల్సిందేనని రేవంత్‌రెడ్డి అనడంతో ఆయన అంగీకారం తెలిపారని పార్టీవర్గాలు వెల్లడించాయి. మోదీపై యుద్ధానికి సిద్ధం అని కూడా రాహుల్‌గాంధీ అన్నారని పేర్కొన్నాయి.

# యుద్ధం తీవ్రరూపం

-మొదటిపేజీ తరువాయి
ఆయన భార్య మన్సూరీ ఖొజాస్తే బాఘెర్జాదే (79) మరణించారు. ఖమేనీని ఆమె 1964లో పెళ్లాడారు. వారికి ఆరుగురు పిల్లలున్నారు. ఆమె బయట ఎక్కువగా కనిపించేవారు కాదు. దాడిలో గాయపడినప్పటి నుంచి ఆమె కోమాలోనే ఉన్నారు.

**ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలే లక్ష్యం..**
ఇరాన్, ఆ దేశానికి మద్దతిస్తున్న మిలిటెంట్ గ్రూపులు.. ఇజ్రాయెల్, అరబ్ దేశాలపై సోమవారం దాడులు చేశాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై దాడి జరిగింది. దీంతో ఆ ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ముందుగానే ఎంబసీని ఖాళీ చేయించడంతో ప్రాణ నష్టం జరగలేదని తెలిసింది. సౌదీ అరేబియాలోని దమ్మమ్‌లో ఉన్న ప్రపంచంలోనే అతి పెద్ద వాటిలో ఒకటైన రస్ తనూరా చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్లతో ఇరాన్ దాడి చేసింది. అయితే వాటిని అడ్డుకున్నామని సౌదీ రక్షణశాఖ వెల్లడించింది. కానీ ఆ ప్రాంతంలో నల్లని పొగ అలముకున్న వీడియోలు బయటకు వచ్చాయి. ప్రస్తుతానికి ఆ కేంద్రాన్ని తాత్కాలికంగా మూసి వేశారు. రస్ తనూరాలో రోజుకు 5 లక్షల బ్యారెళ్ల ముడి చమురును శుద్ధి చేస్తారు. ప్రపంచానికి దాదాపు 7శాతం చమురును ఈ కేంద్రం సరఫరా చేస్తుంది.
గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో మార్షల్ ఐలాండ్స్‌కు చెందిన చమురు రవాణా నౌక ఎంకేడీ వ్యోమ్‌ను బాంబుతో వచ్చిన డ్రోన్ బోట్‌తో ఇరాన్ పేల్చేసింది. ఈ ఘటనలో ఒకరు మరణించారు. చనిపోయిన వ్యక్తి భారతీయుడని ఒమన్ వెల్లడించింది. నౌకలోని మిగతా 21 మంది సిబ్బందిని రక్షించి మరో ఓడలోకి తరలించారు. వీరిలో 16 మంది భారతీయులు, నలుగురు బంగ్లాదేశీయులు, ఒక ఉక్రెయిన్ జాతీయుడున్నారు.
కువైట్‌లోని అహ్మదీ చమురు శుద్ధి కేంద్రం వైపునకు దూసుకొచ్చిన రెండు డ్రోన్లను సైన్యం కూల్చేసింది. అయితే ఆ శిథిలాలు పడి ఇద్దరు కార్మికులకు గాయాలయ్యాయి. తమ దేశంలోని పౌర కేంద్రాలనూ ఇరాన్ లక్ష్యంగా చేసుకుంటోందని కువైట్ ఆరోపించింది.
ఖతార్‌లోని మెసయీద్, రస్ లఫాన్‌లలోని విద్యుత్తు కేంద్రాలపై ఇరాన్ డ్రోన్ దాడులు చేసింది. మెసయీద్‌లో నీటి ట్యాంకు ధ్వంసమైంది. యుద్ధం కారణంగా తాము ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) ఉత్పత్తిని నిలిపేస్తున్నామని ఖతార్ ఎనర్జీ ప్రకటించింది. ఇది ప్రపంచం మొత్తానికి ఎల్ఎన్‌జీని సరఫరా చేస్తుంది. దీంతో ఐరోపాలో ఎల్ఎన్‌జీ ధరలు 50% పెరిగాయి. రెండు ఇరాన్ యుద్ధ విమానాలను కూల్చేశామని ఖతార్ ప్రకటించింది.
అమెరికా యుద్ధ విమానాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని ఇరాన్ ప్రకటించింది. వివరాలను వెల్లడించలేదు. దీనిపై అమెరికా సైన్యమూ స్పందించలేదు.
తమపై ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులను అడ్డుకున్నామని యూఏఈ ప్రకటించింది. అబుధాబీపై ప్రయోగించిన వాటిలో కొన్ని పేలాయని, మరికొన్ని చోట్ల శిథిలాలు పడి మరణాలు సంభవించాయని వెల్లడించింది. దుబాయ్‌లోనూ పేలుడు శబ్దాలు వినిపించాయి.
ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లోని విమానాశ్రయంలో అమెరికా బలగాలపై సోమవారం దాడులు చేశామని ఇరాన్ అనుకూల మిలిటెంట్ గ్రూపు షియాటీ మిలీషియా సరయా ఆలియా అల్-దామ్ వెల్లడించింది. ఇర్బిల్‌లోని అమెరికా స్థావరంపై ఆదివారం దాడులు చేశామని తెలిపింది. సైప్రస్‌లోని బ్రిటన్ స్థావరంపైనా దాడులు చేశామని వివరించింది. డ్రోన్ దాడి కారణంగా బ్రిటన్ వైమానిక స్థావరం స్వల్పంగా దెబ్బతిందని సైప్రస్ తెలిపింది.
లెబనాన్ నుంచి ఇజ్రాయెల్‌పైకి క్షిపణులను ప్రయోగించామని హెజ్‌బొల్లా వెల్లడించింది. వీటిలో ఒక ప్రొజెక్టైల్‌ను అడ్డుకున్నామని, మిగిలినవి ఖాళీ ప్రదేశాల్లో పడ్డాయని ఇజ్రాయెల్ తెలిపింది. ప్రతిగా తాము జరిపిన దాడుల్లో 31 మంది మరణించారని, 149 మంది గాయపడ్డారని వివరించింది. బీరుట్‌లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.
యుద్ధం మొదలైనప్పటి నుంచి తమ సైనికులు నలుగురు మరణించారని అమెరికా వెల్లడించింది. ఇజ్రాయెల్ ప్రధాని ఇల్లు/కార్యాలయం, ఎయిర్‌ఫోర్స్ కమాండర్ ప్రధాన కార్యాలయంపై దాడులు చేశామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ప్రకటించింది. ఈ వార్తలను ఇజ్రాయెల్ ప్రభుత్వ వర్గాలు ఖండించాయి.

**ఇరాన్‌లో 555 మంది మృతి**
అమెరికా-ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో 555 మంది మరణించారు. ఇరాన్‌లో మరణించిన వారిలో చైనా జాతీయుడు ఒకరు ఉన్నారు. ఇరాన్‌లోని 130 నగరాలపై దాడులు జరిగాయి. సోమవారం మధ్యాహ్నం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి.
ఇరాన్‌లోని నతాంజ్ అణు కేంద్రంపై ఆదివారం అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేశాయని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ ఇరాన్ రాయబారి రెజా నజాఫీ తెలిపారు. బీరుట్‌పై జరిపిన దాడిలో హెజ్‌బొల్లా నిఘా విభాగం అధిపతిగా పని చేస్తున్న కమాండర్ హుసేన్ మాక్లెద్ మరణించాడు. దక్షిణ లెబనాన్, బీరుట్‌లలో ప్రజలు పాఠశాలల్లో తలదాచుకుంటున్నారు.

**ప్రతి దాడులు చేస్తాం: అరబ్ దేశాలు**
తమ దేశాల్లోని కీలక ప్రాంతాలపై ఇరాన్ దాడులు చేస్తోందని, ఇలాగే చేస్తే ప్రతి దాడులు చేస్తామని గల్ఫ్‌లోని అరబ్ దేశాలు హెచ్చరించాయి. అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్స్ యుద్ధ విమానాలు మూడింటిని పొరపాటున కువైట్ కూల్చేసింది. సోమవారం ఇరాన్ దాడులు చేస్తున్న సమయంలో ఆ దేశానికి చెందినవిగా పొరపడి వాటిపై గగనతల రక్షణ వ్యవస్థలతో దాడులు చేసింది. వాటిలోని ఆరుగురు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారు.

**చర్చల ప్రసక్తే లేదు: ఇరాన్**
అమెరికాతో చర్చల ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ దిశగా తాము ఆలోచించడం లేదని ఆ దేశ భద్రతాధికారి అలీ లారిజానీ తెలిపారు. 'ఈ దాడులను మేం మొదలు పెట్టలేదు. ట్రంప్ తన తప్పుడు ఆకాంక్షలతో ఈ ప్రాంతాన్ని సంక్షోభంలోకి నెట్టేశారు. ఇజ్రాయెల్ అధికార కాంక్ష కోసం అమెరికా సైనికులను బలి చేస్తున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.
మార్కెట్లు కుదేలు.. చమురు ధరల పెరుగుదల యుద్ధంతో ప్రపంచ మార్కెట్లు కుదేలయ్యాయి. చమురు ధరలు భారీగా పెరిగాయి. పెట్రో ధరలు (ఫ్యూచర్స్) కొన్నిచోట్ల 42% పెరగ్గా, ఎల్ఎన్‌జీ ధరలు(ఫ్యూచర్స్) 50% వరకూ పెరిగాయి.

**తాత్కాలిక సారథిగా అరాఫీ**
సుప్రీం లీడర్‌ను ఎన్నుకునే ప్రక్రియ కొనసాగుతోందని ఇరాన్ వెల్లడించింది. ప్రస్తుత కార్యకలాపాలకు అరాఫీ నాయకత్వం వహిస్తున్నారు. ఆయనకు అధ్యక్షుడు పెజెష్కియాన్, న్యాయాధిపతి ఘోలంహుసేన్ మోహ్‌సెని ఎజీ సహకరిస్తున్నారు.

**తెలంగాణభవన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు**
పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఇబ్బంది పడుతున్న తెలంగాణ ప్రజలను ఆదుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం దిల్లీలోని తెలంగాణభవన్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటుచేసింది. ప్రస్తుతం ఆ ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ వాసులు అత్యవసర పరిస్థితుల్లో సాయం కోసం ఈ కంట్రోల్ రూంని సంప్రదించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. సంక్షుభిత ప్రాంతాల్లో చిక్కుకున్న తెలంగాణ వాసులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. సాయం అవసరమైనవారు దిల్లీ కంట్రోల్ రూంలో వందన బరువా o91 9871999044, సీహెచ్ చక్రవర్తి o91 9958322143, జావేద్ హుస్సేన్ o91 9910014749, రక్షిత్ నాయక్ o91 9643723157లను సంప్రదించవచ్చని తెలిపింది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

**44 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు**
ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల్లో కొనసాగుతున్న దాడుల కారణంగా సోమవారం గల్ఫ్ దేశాలకు రాకపోకలు సాగించాల్సిన 44 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయ్యాయి. దుబాయ్, బహ్రెయిన్, అబుధాబీ, కువైట్, సౌదీ అరేబియా తదితర దేశాల నుంచి శంషాబాద్‌కు రావాల్సిన 22 విమాన సర్వీసులు, హైదరాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన 22 విమానాలు రద్దు చేసినట్లు శంషాబాద్ విమానాశ్రయం అధికారులు తెలిపారు. ఉదయం మస్కట్ నుంచి ప్రయాణికులతో శంషాబాద్‌కు చేరుకున్న ఓ విమాన సర్వీస్ తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు ప్రయాణికులతో మస్కట్‌కు వెళ్లింది.

# ఆ మూడు యుద్ధ విమానాలను కువైట్ పొరపాటున కూల్చింది

కువైట్ గగనతలంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఇరాన్ పై ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న మూడు అమెరికా ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగల్ యుద్ధ విమానాలు కుప్పకూలాయి. ఈ విమానాలను తామే కూల్చామని ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇవి శత్రువుల దాడిలో కూలిపోలేదని.. మిత్రదేశమైన కువైట్ ఎయిర్ డిఫెన్స్ దళాలే వీటిని పొరపాటున కూల్చేశాయని అమెరికా సైన్యం ఓ ప్రకటన చేసింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారికంగా ధృవీకరించింది. అమెరికా కాలమానం ప్రకారం మార్చి 1వ తేదీ రాత్రి 11:03 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో ఇరాన్ నుంచి యుద్ధ విమానాలు, డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులతో దాడులు జరుగుతున్నాయి. ఈ తీవ్ర ఉద్రిక్తతల నడుమ.. అమెరికా విమానాలను శత్రువుల విమానాలుగా పొరబడిన కువైట్ బలగాలు కాల్పులు జరపడంతో అవి కూలిపోయాయి. దీన్నే సైనిక పరిభాషలో 'ఫ్రెండ్లీ ఫైర్' అంటారు. అదృష్టవశాత్తు మూడు విమానాల్లోని మొత్తం ఆరుగురు పైలెట్లు (ఎయిర్ క్రూ) పారాచూట్ల ద్వారా సురక్షితంగా కిందకు దిగారు. వారిని వెంటనే రక్షించామని, ప్రస్తుతం వారంతా ఆరోగ్యంగా ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కువైట్ స్పందించిందని.. ఇది పొరపాటున జరిగిన చర్యగా అంగీకరించిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్లిష్ట సమయంలో కువైట్ రక్షణ దళాలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అమెరికా పేర్కొంది. ఘటనకు దారితీసిన పూర్తి కారణాలపై దర్యాప్తు జరుగుతోంది.



## ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి చేశాం

మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు మరింత ముదురుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భీకర పోరు సోమవారం నాటికి మూడో రోజుకు చేరుకోగా, పరిస్థితి ఊహించని మలుపులు తిరుగుతోంది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఆశ్చర్యకరమైన రీతిలో క్షిపణి దాడి చేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సంచలన ప్రకటన చేసింది. ఈ దాడిలో అత్యంత శక్తివంతమైన 'ఖైబర్' మిస్సైళ్లను వినియోగించినట్లు ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. నెతన్యాహు కార్యాలయంతో పాటు ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ కమాండర్ హెడ్‌క్వార్టర్స్‌ను కూడా తాము టార్గెట్ చేశామని, ఈ దాడి తర్వాత నెతన్యాహు పరిస్థితి ఏంటన్నది తెలియదని ఐఆర్జీసీ పేర్కొంది. ఈ ప్రకటన అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. తమ ప్రకటనలో ఇజ్రాయెల్ ప్రధానిని 'క్రిమినల్'గా అభివర్ణిస్తూ, జియోనిస్ట్ పాలన అంతమే తమ లక్ష్యమని ఇరాన్ ఆర్మీ స్పష్టం చేసింది. గత శనివారం అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన భారీ వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో రగిలిపోతున్న ఇరాన్, దీనికి ప్రతీకారంగానే తాము ఈ విధ్వంసకర దాడులకు దిగుతున్నట్లు ప్రకటించింది. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల వల్ల ఇరాన్‌లో ఇప్పటివరకు 555 మంది మరణించినట్లు ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ గణాంకాలను విడుదల చేసింది. ఇది ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద విషాదంగా మారడంతో, ఆ దేశం ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. తాజా దాడుల్లో తెల్ అవీవ్‌లోని ప్రధాని కార్యాలయంతో పాటు హైఫాలోని కీలక భద్రతా, సైనిక కేంద్రాలు, తూర్పు జెరూసలెంపై కూడా ఇరాన్ క్షిపణులు దూసుకొచ్చాయి. జెరూసలెం పరిసరాల్లో భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు ఏఎఫ్‌పీ (ఏఎఫ్ పీ) జర్నలిస్టులు రిపోర్ట్ చేశారు. అయితే, ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) మాత్రం ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామని ప్రకటించింది. ఇరాన్ నుంచి వచ్చిన క్షిపణులను తమ ఐరన్ డోమ్, ఇతర రక్షణ వ్యవస్థలు గాల్లోనే అడ్డుకున్నాయని, ఈ దాడుల్లో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని ఇజ్రాయెల్ వర్గాలు తెలిపాయి. ఈ యుద్ధం ఇప్పుడు కేవలం ఇరు దేశాలకే పరిమితం కాకుండా గల్ఫ్ ప్రాంతం మొత్తానికి విస్తరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

## ఇస్రో ప్రయోగాలకు 3 నెలల పాటు బ్రేక్!



సూళ్లూరుపేట
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) రూపొందించిన పీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగాల్లో..ఒకే రకమైన సాంకేతిక లోపంతో రెండు ప్రయోగాలు విఫలం కావడంతో 3 నెలల పాటు ప్రయోగాలకు ఇస్రో బ్రేక్ వేసింది. గతేడాది మే నెలలో పీఎస్ఎల్వీ సీ61, ఈ ఏడాది జనవరిలో పీఎస్ఎల్వీ సీ62 రాకెట్‌లు విఫలమైన తరువాత మళ్లీ ప్రయోగాల జోలికి పోలేదు. ఈ రెండు రాకెట్లు ఒకే తరహా సాంకేతికపరమైన లోపంతో విఫలమయ్యాయి. పీఎస్ఎల్వీ సీ61 ప్రయోగం విఫలమైనప్పుడు శాస్త్రవేత్తలు ఏమరుపాటుగానే ఉండిపోయారు. అదే తరహాలోనే మరో ప్రయోగం కూడా విఫలం కావడంతో కేంద్రం తీవ్రంగా పరిగణించి విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇటీవల శ్రీహరికోటలో విచారణ జరిపింది. రెండు రాకెట్లకు మూడో దశలోనే సాంకేతిక లోపం తలెత్తింది. మూడో దశ అంటే ఘన ఇంధన దశ. ఘన ఇంధన మోటార్‌లు షార్ కేంద్రంలోనే తయారు చేస్తారు. అందుకే ఈ కమిటీ సాలిడ్ మోటార్ దశలోనే ఎందుకు ఇబ్బంది వచి?చందనే దానిపై తనిఖీలు చేపట్టి దానికి సంబ్యంధించిన ఇంజినీర్లను విచారించింది. ఇలా అన్ని సెంటర్లకు కమిటీ వెళ్లి విచారిస్తుంది. దీంతో 3 నెలల పాటు ప్రయోగాలు ఉండకపోవచ్చునని షార్ వర్గాల సమాచారం. దీంతో ఈ ఏడాది అనుకున్న గగన్‌యాన్ ప్రాజెక్టు ప్రయోగాలు కూడా ఆలస్యమయ్యే అవకాశముంది. చంద్రయాన్--4 ప్రయోగం కూడా కొంత ఆలస్యం కావచ్చనే చర్చ ఇస్రో వర్గాల్లో నడుస్తోంది.


## భారత్‌కు 2.6 బిలియన్ డాలర్ల యురేనియం

న్యూఢిల్లీ
యురేనియం, అరుదైన ఖనిజాల సరఫరా విషయంలో భారత్, కెనడా మధ్య కీలకమైన అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదిరాయి. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని త్వరలోనే ఖరారు చేసుకోవాలని ఇరుదేశాలు నిర్ణయానికొచ్చాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సంబంధాల్లో పురోగతిపై విస్తృతంగా చర్చించారు. రాబోయే రోజుల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంతోపాటు ద్వైపాక్షిక వార్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా నూతన ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేశారు. రక్షణ, క్రిటికల్ టెక్నాలజీ, చిన్న, మధ్య తరహా అణు రియాక్టర్లు, విద్య, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని మోదీ, మార్క్ కార్నీ తీర్మానించారు. కెనడా ప్రధానితో భేటీ అనంతరం మోదీ ఒక ప్రకటన విడుదల చేశారు. భారత్, కెనడా సంబంధాలు ఇప్పుడు నూతన శక్తి, పరస్పర విశ్వాసం, సానుకూలతను సంతరించుకున్నాయని ఉద్ఘాటించారు. యురేనియం ఒప్పందంలో భాగంగా భారత అణు ఇంధన రంగానికి కెనడా సహకారం అందించబోతోంది. 2.6 బిలియన్ డాలర్ల విలువైన యురేనియం సరఫరా చేయనుంది.

**సంప్రదింపులు, దౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవాలి**
ఉగ్రవాదం, తీవ్రవాదం, హింసాత్మక భావజాలం కేవలం భారత్, కెనడాలకే కాకుండా భూగోళంపై మొత్తం మానవాళికి ముప్పుగా మారాయని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రెండు దేశాలదీ ఒక్కటే మాట అని వివరించారు. ఉగ్రవాదం, తీవ్రవాదంతోపాటు రాడికలైజేషన్‌పై పోరాటంలో భారత్, కెనడా మధ్య సహకారం ప్రపంచ శాంతి, స్థిరత్వానికి అత్యంత కీలకమని అన్నారు. కెనడాపై దాడులు, పశ్చిమాసియాలో తాజా పరిణామాలు, అక్కడి ప్రజల భద్రతకు సవాళ్లు ఎదురవుతుండడంపై మోదీ, మార్క్ కార్నీ చర్చించారు. అభిప్రాయాలు పంచుకున్నారు. వివాదాలు, ఘర్షణలను సంప్రదింపులు, దౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవాలని మోదీ సూచించారు. అలాంటి ప్రయత్నాలకు తమ మద్దతు కచ్చితంగా ఉంటుందని స్పష్టం చేశారు. పశ్చిమాసియా పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. అక్కడ భారతీయులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారి భద్రత కోసం ఆయా దేశాలతో కలిసి పని చేస్తూనే ఉంటామని పేర్కొన్నారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు బలహీన పడుతున్న నేపథ్యంలో భారత్‌తో వాణిజ్యానికి కెనడా అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా తమ ఇరుదేశాల వాణిజ్య సంబంధాలను మరింత విస్తృతపర్చుకోవాలని ప్రధాని మోదీ, మార్క్ కార్నీ నిర్ణయించుకున్నారు.

**భారత్‌లో కెనడా వర్సిటీ క్యాంపస్‌లు**
ద్వైపాక్షిక వార్షిక వాణిజ్యాన్ని మరో నాలుగేళ్లలో 50 బిలియన్ డాలర్లకు చేర్చడమే తమ ధ్యేయమని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేసుకుంటామన్నారు. భారత్, కెనడా మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని త్వరలోనే ఖరారు చేస్తామని, దీనివల్ల రెండు దేశాల్లో నూతన పెట్టుబడులు వస్తాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. కెనడా పెన్షన్ నిధి నుంచి భారత్‌లో 100 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టారని, మనదేశ ప్రగతి చరిత్ర పట్ల కెనడాకు ఉన్న బలమైన విశ్వాసానికి ఇదొక నిదర్శనమని స్పష్టం చేశారు. భారత్, కెనడాల మధ్య ప్రస్తుతం వార్షిక వాణిజ్యం 13 బిలియన్ డాలర్లుగా ఉంది. కెనడా నుంచి అరుదైన ఖనిజాలు దిగుమతి చేసుకోవడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. తద్వారా సప్లై చైన్స్ బలోపేతం అవుతాయన్నారు. ఇంధన రంగంలో 'తదుపరి తరం భాగస్వామ్యం' నిరి?మంచుకుంటున్నామని చెప్పారు. హైడ్రోకార్బన్లు సహా పునరుత్పాధక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ స్టోరేజీపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నామని వివరించారు. దీర్ఘకాలంలో యురేనియం కోసం కెనడాలో చరిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నామని మోదీ హర్షం వ్యక్తం చేశారు. రక్షణ రంగంలో భారత్, కెనడాల మధ్య సహకారం నానాటికీ పెరుగుతుండడం రెండు దేశాల లోతైన మైత్రికి, పరస్పర విశ్వాసానికి ప్రతీక అని వివరించారు. కెనడా యూనివర్సిటీల క్యాంపస్‌లు మన దేశంలో ఏర్పాటు కాబోతున్నాయని తెలియజేశారు. విద్యా రంగంలో ఇరుదేశాలు పరస్పరం సహకరించుకుంటాయని స్పష్టం చేశారు. కీలక రంగాల్లో భారత్‌తో సంబంధాలను పటిష్టం చేసుకోవాలన్నదే తమలక్ష్యమని మార్క్ కార్నీ తేలి?చచెప్పారు. ఇరుదేశాలు లబ్ధి పొందేలా కలిసి పని చేస్తామన్నారు. యురేనియం ఒప్పందాన్ని భారత్, కెనడాల స్నేహానికి ప్రతీకగా అభివరి?ణంచారు.

**సంస్కరణలు, సులభతర వాణిజ్యానికి పెద్దపీట: మోదీ**
భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. దేశీయంగా వినియోగం పెరుగుతుండడం, భారీగా పెట్టుబడులు వస్తుండడం, డిజిటల్ ఎకానమీ వంటివి ఇందుకు దోహదం చేస్తున్నాయని తెలిపారు. సోమవారం ఇండియా--కెనడా సీఈఓ ఫోరమ్ సదస్సులో ఆయన ప్రసంగించారు. సంస్కరణలతోపాటు సులభతర వాణిజ్యానికి పెద్దపీట వేస్తున్నామని, ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత వేగంగా పరుగులు తీయడం తథ్యమని స్పష్టం చేశారు. కెనడాతో కలిసి త్వరలోనే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం(సీఏపీఏ) కుదుర్చుకుంటామని వెల్లడించారు. ఈ సదస్సులో భారత్, కెనడా వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.



# మంచిదని ఫుల్లుగా తాగుతున్నారా?

అతిగా నీరు తాగడం మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచి, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యానికి హానికరం. తరచుగా మూత్రవిసర్జన, వాపు, తలనొప్పి వంటి లక్షణాలు అధిక హైడ్రేషన్‌ను సూచిస్తాయి. మీ వయస్సు, బరువు, శారీరక శ్రమను బట్టి రోజుకు 2-3 లీటర్లు తాగడం సరిపోతుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాల కోసం సమతుల్య జీవనశైలి అవసరం. మీరు ఎంత ఎక్కువ నీరు తాగితే అది మీ శరీరానికి, పిండాలకు అంత మంచిదని చాలా మంది నమ్ముతారు.. ఇలానే రోజు మొత్తంలో ఎక్కువ నీరు తాగుతారు.. అయితే.. మూత్రపిండాల పని రక్తాన్ని శుభ్రపరచడం, శరీరం నుండి అవసరమైన, విషపూరిత పదార్థాలను వేరు చేయడం.. మూత్రం ద్వారా వాటిని విసర్జించడం. మనం తాగే నీరు ఈ ప్రక్రియలో సహాయపడుతుంది. కానీ నీటిని అధికంగా వినియోగించినప్పుడు, అది మూత్రపిండాలపై అధిక ఒత్తిడిని కలిగిస్తుంది.. శరీర సహజ సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఎక్కువ నీరు త్రాగడం వల్ల తరచుగా మూత్ర విసర్జన, వాపు, తలనొప్పి , అలసట, వికారం, కొన్నిసార్లు తలతిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందికి చేతులు, కాళ్ళు బరువుగా ఉండటం, నిద్ర పట్టడంలో ఇబ్బంది కలగవచ్చు. ఈ సంకేతాలు శరీరం అవసరమైన దానికంటే ఎక్కువ నీటిని తీసుకుంటున్నట్లు సూచిస్తాయి. ఢిల్లీ ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి దీని గురించి సవివరంగా వివరించారు. ఒక వ్యక్తి నిరంతరం అవసరమైన దానికంటే ఎక్కువ నీరు తాగినప్పుడు, మూత్రపిండాలు దానిని పదే పదే ఫిల్టర్ చేయాల్సి వస్తుంది. ఇది మూత్రపిండాల సామర్థ్యంపై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. అధిక నీరు శరీరంలోని ఉప్పు, ఇతర ఎలక్ట్రోలైట్‌ల సమతుల్యతను దెబ్బతీస్తుంది.. దీని వలన సోడియం స్థాయిలు తగ్గుతాయి. ఈ స్థితిలో, కణాలలో నీరు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది, ఇది మెదడు, కండరాలకు హానికరం కావచ్చు. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే, మూత్రం చాలా పాలిపోయినట్లు కనిపించడం లేదా తరచుగా మూత్రవిసర్జన చేయడం కూడా ఒక సంకేతం కావచ్చు. ఇది చాలా కాలం పాటు కొనసాగితే, ఇప్పటికే బలహీనమైన మూత్రపిండాలు ఉన్నవారిలో సమస్య మరింత తీవ్రమవుతుంది. అందువల్ల, ఎక్కువ నీరు త్రాగడం వల్ల మూత్రపిండాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుంది.. అని వివరించారు. నీటి అవసరాలు ప్రతి వ్యక్తికి ఒకేలా ఉండవు. అవి వయస్సు, బరువు, వాతావరణం, శారీరక శ్రమ, ఆరోగ్యంపై ఆధారపడి ఉంటాయి. సాధారణంగా, రోజుకు 2 నుండి 3 లీటర్ల నీరు సరిపోతుందని భావిస్తారు. వేడి వాతావరణంలో లేదా మీరు అధికంగా చెమట పట్టినట్లయితే ఈ మొత్తాన్ని కొద్దిగా పెంచవచ్చు. దాహం వేసినప్పుడు నీరు త్రాగడం, మీ మూత్రం రంగును గమనించడం సులభమయిన మార్గం.. లేత పసుపు రంగు సాధారణమైనదిగా పరిగణించబడుతుంది. మీ మూత్రం స్పష్టంగా, తరచుగా వస్తూ ఉంటే, అది అధిక హైడ్రేషన్‌కు సంకేతం కావచ్చు. మీ వైద్యుడిని సంప్రదించకుండా మీరు ఎక్కువ నీరు తాగే అలవాటును పెంచుకోకూడదు. మీ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నీరు మాత్రమే కాదు, సమతుల్య జీవనశైలి కూడా అవసరం. మీ ఉప్పు తీసుకోవడం పరిమితం చేయండి.. వేయించిన ఆహారాలను నివారించండి. క్రమం తప్పకుండా భోజనం చేయండి.. తగినంత నిద్ర పొందండి. మీ వైద్యుడిని సంప్రదించకుండా ఎక్కువ కాలం నొప్పి నివారణ మందులు తీసుకోవడం మానుకోండి.. ఎందుకంటే అవి మీ మూత్రపిండాలను దెబ్బతీస్తాయి. రక్తపోటు, చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. మితమైన వ్యాయామం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి.

# ఆరోగ్యానికి ఏది మంచిది?



ఆరోగ్యం పట్ల అవగాహన పెరగడంతో డైట్ చార్ట్‌లో సూపర్ ఫుడ్స్ హవా కొనసాగుతోంది. ముఖ్యంగా చియా సీడ్స్, గుమ్మడి గింజలు పోషకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. అయితే బరువు తగ్గాలనుకునే వారు దేనిని ఎంచుకోవాలి? కండరాల పుష్టి కోసం ఏది మేలు చేస్తుంది? ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యంపై శ్రద్ధ చూపే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. సరైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధులను దూరం చేసుకోవచ్చనే అవగాహన అందరిలోనూ వస్తోంది. ఈ క్రమంలోనే సూపర్ సీడ్స్‌గా పిలిచే చియా గింజలు, గుమ్మడి గింజలు నేడు ప్రతి ఒక్కరి కిచెన్ డైట్‌లో భాగమవుతున్నాయి. అయితే ఈ రెండింటిలో ఏది మీ శరీరానికి ఎక్కువ మేలు చేస్తుందనే విషయంలో చాలామందికి స్పష్టత ఉండదు. వాస్తవానికి ఈ రెండు గింజలు పోషకాల గనులే అయినప్పటికీ, వాటి పనితీరు, ప్రయోజనాలు వేర్వేరుగా ఉంటాయి. మీరు బరువు తగ్గాలని లేదా జీర్ణక్రియను మెరుగుపరుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటే చియా సీడ్స్ అద్భుతమైన ఎంపిక. వీటిలో గుమ్మడి గింజల కంటే సుమారు ఐదు రెట్లు ఎక్కువ ఫైబర్ ఉంటుంది. ఈ పీచు పదార్థం వల్ల ఆహారం తిన్న తర్వాత కడుపు నిండుగా ఉన్న అనుభూతి కలుగుతుంది. తద్వారా అనవసరమైన ఆకలి తగ్గుతుంది. అంతేకాకుండా చియా గింజలు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, కాల్షియానికి ప్రధాన వనరులు. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా ఎముకల దృఢత్వానికి కూడా తోడ్పడతాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారిలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి ఇవి ఎంతగానో సహకరిస్తాయి. మరోవైపు కండరాల బలం, మానసిక ప్రశాంతత కోరుకునే వారికి గుమ్మడి గింజలు సరైన తోడుగా నిలుస్తాయి. చియా గింజలతో పోలిస్తే వీటిలో ప్రోటీన్ శాతం చాలా ఎక్కువ. శరీర కణాల మరమ్మత్తుకు, కండరాల నిర్మాణానికి ఈ ప్రోటీన్ అత్యవసరం. అన్నింటికంటే ముఖ్యంగా గుమ్మడి గింజల్లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడమే కాకుండా నరాలు, కండరాల పనితీరును మెరుగుపరుస్తుంది. రాత్రిపూట నిద్రలేమితో బాధపడేవారు ఈ గింజలను తీసుకోవడం వల్ల వీటిలోని ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ వల్ల ప్రశాంతమైన నిద్ర పడుతుంది. వీటిలో ఉండే జింక్ మరియు విటమిన్-ఇ రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా మారుతాయి. చివరగా ఈ రెండింటిలో ఏదో ఒకదానికే పరిమితం కాకుండా రెండింటినీ మీ దైనందిన ఆహారంలో చేర్చుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల మీకు ఫైబర్, ప్రోటీన్, మెగ్నీషియం, ఒమేగా-3 వంటి అన్ని రకాల పోషకాలు సమతుల్యంగా అందుతాయి. అయితే తీసుకునే విధానంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి. చియా గింజలను ఎప్పుడూ నేరుగా పొడిగా తినకూడదు వాటిని నీటిలో లేదా స్మూతీస్ వంటి ద్రవ పదార్థాల్లో కనీసం 20 నిమిషాలు నానబెట్టిన తర్వాతే తీసుకోవాలి. గుమ్మడి గింజలను పచ్చిగా లేదా దోరగా వేయించి స్నాక్స్‌లా తీసుకోవచ్చు. మీ శరీర అవసరాలను బట్టి ఈ సూపర్ సీడ్స్‌ను మీ డైట్‌లో భాగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండి.

# ఈ చేప తింటే ఆ సమస్యలన్నీ మాయం



అధిక రక్తపోటు, మధుమేహం, కొవ్వు సమస్యలతో సతమతమవుతున్నారా? అయితే చేపల ప్రియుల కోసం ఒక శుభవార్త.. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. పండుగప్ప చేపను తినడం వల్ల దీర్ఘకాలిక సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చని తేలింది. నాన్‌వెజ్ ప్రియుల బాగా ఇష్టంగా తినేది చేపలు. చేపల పులుసు, చేపల ఫ్రై అంటే చాలా మందికి పిచ్చి. అయితే మీరు మార్కెట్‌కు వెళ్లే ముందు ఈ విషయం తెలుసుకోండి. మీరు బరువు తగ్గాలని చూస్తున్నారా? లేదా కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవాలనుకుంటున్నారా? అయితే పండుగప్ప చేప మీ ఆహారంలో ఉండాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. కొడువా చేప కేవలం రుచిలోనే కాదు ఆరోగ్య ప్రయోజనాల్లోనూ మేటి అని తేలింది. ముఖ్యంగా రక్తపోటును నియంత్రించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. 2017-18లో పశ్చిమ బెంగాల్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు నిర్వహించిన పరిశోధన ఫలితాలు గతేడాది విడుదలయ్యాయి. ఈ నివేదిక ప్రకారం.. పండుగప్ప చేప రక్తంలోని చక్కెర స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుందని స్పష్టమైంది. పండుగప్ప చేపలో ఉండే ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండె జబ్బులు, గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అంతేకాకుండా ఇందులోని ఒమేగా-3 ఆమ్లాలు మెదడు పనితీరును మెరుగుపరిచి, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. ఇది పిల్లల నుండి వృద్ధుల వరకు అందరికీ ఎంతో మేలు చేస్తుంది. ఈ చేపలో విటమిన్-ఎ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగుపరచడమే కాకుండా వృద్ధులలో వచ్చే కంటిశుక్లం సమస్యను ఆలస్యం చేస్తాయి. అలాగే ఇతర చేపలతో పోలిస్తే ఇందులో విటమిన్-డి అత్యధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చడానికి, రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి తోడ్పడుతుంది. బరువు తగ్గాలని కఠినమైన డైట్ ఫాలో అయ్యేవారికి ఈవా చేప ఒక గొప్ప వరం. 100 గ్రాముల పండుగప్ప చేపలో సుమారు 22 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది కండరాల బలానికి అవసరం. సాల్మన్ చేపతో పోలిస్తే ఇందులో కేలరీలు సగం మాత్రమే ఉంటాయి. అధిక ప్రోటీన్, తక్కువ కేలరీలు ఉండటం వల్ల ఇది శరీరంలో అదనపు కొవ్వును కరిగించి, బరువు తగ్గడానికి దోహదపడుతుంది.

# వేసవిలో మజ్జిగ ఎక్కువగా తాగుతున్నారా?




వేసవికాలంలో చాలా మంది మజ్జిగ ఎక్కువగా తాగుతుంటారు. కొందరు సాధారణ మజ్జిగ తాగుతారు. మరికొందరు జీలకర్ర, ఇతర మసాలాలు, సుగంధ ద్రవ్యాలు కలిపి మసాలా మజ్జిగ తాగుతారు. కొందరు భోజనం తర్వాత, మరికొందరు రాత్రి భోజనం తర్వాత మజ్జిగ తాగుతారు. కానీ అందరూ మజ్జిగ తాగడం వల్ల ప్రయోజనం ఉండదు. ప్రతి ఒక్కరి శరీరంలో తలెత్తే సమస్యలు భిన్నంగా ఉంటాయి. కాబట్టి, సాధారణంగా మజ్జిగ తాగడానికి బదులుగా, మజ్జిగ తాగేటప్పుడు కొన్ని మార్పులు చేసుకోవడం అవసరం. ఆయుర్వేదంలో, మజ్జిగ తీసుకోవడం ప్రతి వ్యక్తి శరీర స్వభావాన్ని బట్టి భిన్నంగా ఉంటుంది. ఉదాహరణకు, వాత స్వభావం ఉన్నవారు మజ్జిగ తాగే ముందు కొన్ని మార్పులు చేసుకోవాలి. వాత స్వభావం ఉన్నవారు నేరుగా చల్లని మజ్జిగ తాగే బదులు 1 చిటికెడు ఉప్పు కలిపి మజ్జిగ తాగాలి. ఇలా చేయడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు తగ్గుతాయి. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. తరచుగా మజ్జిగ తాగిన వెంటనే టాయిలెట్‌కు వెళతారు. ఉప్పు లేదా నల్ల ఉప్పుతో మజ్జిగ తాగడం వల్ల తరచూ మూత్రానికి వెళ్లే వారికి సమస్య తగ్గుతుంది. ఇలా చేస్తే జీర్ణక్రియ బలంగా ఉంటుంది. సరిగ్గా తీసుకుంటే, వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలను సమతుల్యం చేయడంలో మజ్జిగ ప్రయోజనకరంగా ఉంటుంది. పిత్త స్వభావం ఉన్నవారు మజ్జిగను ఎలా తాగాలి?: పిత్త స్వభావం ఉన్నవారు చిటికెడు గ్రాన్యులేటెడ్ చక్కెరతో కలిపి మజ్జిగ తాగాలి. పిత్తాశయ రాళ్ళు శరీరంలో వేడిని సృష్టిస్తాయి. వాపు, ఆమ్లత్వాన్ని కలిగిస్తాయి. మజ్జిగ, గ్రాన్యులేటెడ్ చక్కెర మిశ్రమం శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మంచి జీర్ణక్రియకు సహాయపడుతుంది. కఫ స్వభావం ఉన్నవారు మజ్జిగను ఎలా తాగాలి?: కఫ స్వభావం ఉన్నవారు మజ్జిగలో చిటికెడు సుంతను కలిపి తాగాలి. ఇది మజ్జిగ తాగిన వెంటనే కఫం బయటకు రాకుండా చేస్తుంది. గొంతు నొప్పి, ముక్కు మూసుకుపోవడం వంటి సమస్యలు తలెత్తవు, జీర్ణక్రియ మందగించదు. ఆయుర్వేదం ప్రకారం, ఏదైనా పానీయం లేదా ఆహార పదార్థం, ప్రభావం ఏ వ్యక్తిపైనా ఒకేలా ఉండదు. సరిగ్గా తీసుకుంటే, ఏదైనా ఆహార పదార్థం ఔషధంలా పనిచేస్తుంది. అందువల్ల, శరీర లోపాలు, ధోరణులను దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాలను తీసుకోవాలి. తద్వారా ఇది జీర్ణక్రియను సమతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

# హైదరాబాద్ నగరంలో ఆది, సోమవారాల్లోనే
# అత్యధిక రోడ్డు ప్రమాదాలు

### ఉదయం, మధ్యాహ్నాల్లోనే ఎక్కువ యాక్సిడెంట్లు

**గతేడాది ఘటనలపై అధ్యయనం చేసిన హైదరాబాద్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం పోలీసులు**



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఎటుచూసినా ట్రాఫిక్ రద్దీ కనిపిస్తున్నది. ఎప్పుడు ఏదో ఒక రోడ్డు ప్రమాదం జరుగుతున్నది. అది ఏయే రోజుల్లో, ఎప్పుడెప్పుడు జరుగుతున్నాయనేది ఎవరూ చెప్పలేకపోయినా.. గత అనుభవాల నేపథ్యంలో అంచనా వేస్తున్నారు హైదరాబాద్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం పోలీసులు. ఇటీవల నిర్వహించిన తాజా అధ్యయనంలో ఆశ్చర్యకరమైన, ఆందోళన కలిగించే అంశాలు వెలుగుచూశాయి. నగరంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో అత్యధికం ఆదివారం, సోమవారం రోజుల్లోనే జరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా రాత్రి, ప్రత్యేకించి అర్ధరాత్రి జరుగుతాయని చర్చ ప్రజల్లో ఉన్నప్పటికీ ఈ అధ్యయనంలో మాత్రం ఆశ్చర్యపోయే విధంగా ఉదయం, మధ్యాహ్నాల్లోనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్య కూడా అప్పుడే ఎక్కువగా ఉంటున్నదని పోలీసులు చెప్పారు.

**ఆది, సోమవారాల్లోనే..!**

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రోడ్డు ప్రమాదాల తీవ్రతను అంచనా వేసేందుకు ప్రత్యేక అధ్యయనం చేశారు. గత సంవత్సరం నగరంలో నమోదైన మొత్తం 2801 ప్రమాద కేసులను విశ్లేషించగా, వారం మొత్తం మీద ఆదివారం అత్యంత ప్రమాదకరమైన రోజుగా నిలిచింది. సెలవురోజు కావడంతో రోడ్లు ఖాళీగా ఉంటాయని భావించే వాహనదారులు అతివేగంతో దూసుకెళ్లడం వల్ల 448 ప్రమాదాలు జరిగాయి. వారం ప్రారంభంలో ఉండే హడావుడి, ఆఫీసులకు వెళ్లే తొందరలో 433 ప్రమాదాలు సంభవించాయి.

శనివారం వారాంతపు వేడుకలు, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల 408 ప్రమాదాలు నమోదయ్యాయి. మిగిలిన రోజుల్లో మంగళవారం నుంచి శుక్రవారం వరకు ప్రమాదాల సంఖ్య సగటున 350 నుంచి 400 మధ్యలో ఉంది.

ప్రమాదాలు కేవలం రాత్రివేళల్లోనే కాదు.. గణాంకాల ప్రకారం ఉదయం, మధ్యాహ్నం వేళల్లో కూడా జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. ఉదయం 9-10 గంటల మధ్య ఆఫీసు రద్దీ సమయం కావడంతో అత్యధికంగా 156 ప్రమాదాలు జరిగాయి. మధ్యాహ్నం మూడు నుంచి నాలుగు గంటల మధ్య ఎండ తీవ్రత లేదా అలసట వల్ల ఏమరుపాటుగా ఉండడంతో 151 ప్రమాదాలు సంభవించాయి. రాత్రి ఎనిమిది గంటల నుంచి తొమ్మిది గంటల మధ్య పనిముగించుకుని ఇంటికి వెళ్లే తొందరలో 149 ప్రమాదాలు నమోదయ్యాయి.

**ప్రమాదాలకు కారణాలివే..**

రహదారులు ఖాళీగా కనిపిస్తే చాలు,, వేగం పెంచుతున్న వాహనదారులు జంక్షన్ల వద్ద రెడ్ సిగ్నల్ పడినప్పటికీ దూసుకెళ్తున్నారు. అకస్మాతుగా గల్లీల నుంచి వచ్చి రోడ్డుపై వెళ్లే ఇతర వాహనాలను ఢీకొడుతున్నారు. వేగాన్ని కంట్రోల్ చేయలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సిటీ ట్రాఫిక్ పోలీసులు నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదాలకు ప్రధానంగా మూడు కారణాలను గుర్తించారు. ఖాళీ రోడ్లు కనిపించగానే ఎక్సలేటర్ పెంచడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం, రాంగ్‌రూట్‌లో రావడం, అజాగ్రత్తగా యూటర్న్ తీసుకోవడం వంటి కారణాలతో పాటు వారాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. పెరుగుతున్న ప్రమాదాలను అదుపు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ముమ్మురం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికే నగరంలో 600కి పైగా ప్రమాదాలు జరగడం పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పెంచడంతోపాటు, నిబంధనలు ఉల్లంఘించే వారికి జైలుశిక్షలు కూడా విధిస్తున్నారు. రోడ్డుపై మీ కోసం ఎదురుచూసే కుటుంబసభ్యులను గుర్తుంచుకోండని, వేగం కంటే ప్రాణం ముఖ్యమని పోలీసులు సూచిస్తున్నారు.

**ఏయే సమయాల్లో..!**

ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ? 429,మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు -737,రాత్రి 7.01 గంటల నుంచి 9 గంటల మధ్య -281 ప్రమాదాలు

# హోలీ పండుగను సురక్షితంగా, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలి

**డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

**రాజన్న సిరిసిల్ల :** జిల్లా ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా, సురక్షిత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఐపీఎస్ సూచించారు. హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరఫున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ , స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం, బైక్‌లకు సైలెన్సర్ తొలగించి నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని, వీటిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హోలీ అనంతరం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని, గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, ఇతర మతాల వారిని గౌరవిస్తూ మతసామరస్యంతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పాలనపై ఎంపీ వద్దిరాజు మండిపాటు



రాష్ట్రంలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని,పేదల ఇండ్లను కూల్చడమే పాలకులు ఒక పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ప్రజాపాలన,ఇందిరమ్మ రాజ్యమంటూ పాలకులు ఊదరగొడుతున్నారని, వాస్తవానికిప్పుడు కొనసాగుతున్నది "బుల్డోజర్ల రాజ్యం"అని ఆయన దుయ్యబట్టారు.రామగుండంలో పేదల ఇండ్లను, మహబూబ్ నగర్ లో దివ్యాంగుల గూళ్లను,వెలుగుమట్లలో నిరుపేదల గుడిసెలను కూల్చారని,హైడ్రా పేరుతో పాలకులు విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు.ఎంపీ రవిచంద్ర హైదారాబాద్ తెలంగాణ భవన్ లో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు జాడే కనిపించట్లేది ఆవేదన చెందారు.కాంగ్రెస్ నాయకులకు పాలించడం రాక"డైవర్షన్ పాలిటిక్స్" చేస్తున్నారని,మూసీ సుందరీకరణ,గాంధీ సరోవర్ పేరుతో అపార్టుమెంట్లు,పక్కా ఇండ్లను నేలమట్టం చేసే ప్రయత్నాలు జరుగుతుండడం శోచనీయమన్నారు.రాష్ట్రానికి వచ్చిన కాంగ్రెస్ అధినేత రాహూల్ గాంధీ ఇక్కడ నెలకొన్న గందరగోళ పరిస్థితులపై దృష్టి సారిస్తే బాగుంటుందని ఎంపీ రవిచంద్ర హితవు పలికారు.ఎన్నికలకు ముందు రాహూల్, ప్రియాంకా గాంధీలు వరంగల్, కామారెడ్డి తదితర డిక్లరేషన్లను ఆర్భాటంగా ప్రకటించి,432కుపైగా హామీలిచ్చారన్నారు.ఈ హామీల అమలు ఎంతవరకు వచ్చిందో,ఇస్తామన్న 2లక్షల ఉద్యోగాలలో ఇప్పటి వరకు భర్తీ జరిగిందెన్నో సమీక్షించాల్సిన బాధ్యత రాహూల్ గాంధీపై ఉందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు "బుల్డోజర్ రాజ్య"అంటూ విమర్శించే రాహూల్ తాము పాలిస్తున్న తెలంగాణలో ప్రతినిత్యం బుల్డోజర్ల కింద పేదల బతుకులు చితికిపోవడం గురించి పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొన్నేళ్లుగా జీవనం గడుపుతున్న పేదలపై పోలీస్ బలగాలతో విరుచుకుపడి గుడిసెలను నేలమట్టం చేయడంతో "ఇరాన్,గాజా"ల మాదిరి పరిస్థితి నెలకొన్నదని ఎంపీ వద్దిరాజు ఆందోళన వ్యక్తం చేశారు.నిల్వ నీడలేక,ఆకలితో అలమటిస్తున్న బాధితులను బీఆర్ఎస్ తరఫున ఆదుకుంటుంటే ఓర్వలేని పాలకులు పోలీసులతో కొట్టిస్తున్నారని, అంబేడ్కర్ భవనం నుంచి తరిమికొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.వెలుగుమట్లలో నెలకొన్న పరిస్థితులు,బాధితుల హృదయవిదారక బతుకులను కళ్లారా చూసేందుకు ఖమ్మంలో పర్యటించాల్సిందిగా మీడియా ద్వారా రాహూల్ గాంధీని ఆయన కోరారు.బాధితులకు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీనిచ్చినట్లు తాము అధికారంలోకి వచ్చాక కట్టించి న్యాయం చేస్తామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,గాంధీ నాయక్,బొమ్మెర రాంమూర్తి, డాక్టర్ కురవ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన రంగులు వద్దు

**సహజ సిద్ధంగా దొరికే పువ్వులతో చేసిన రంగులు వాడదాం**



**ఆదిలాబాద్ :** ప్రకృతి సహజంగా దొరికే పువ్వుల తో తయారు చేసిన రంగులతో హోలీ పండగను ఘనంఘా జరుపుకోవాలని..రసాయన రంగులు, యువత వికృత ఇంజన్ ఆయిల్,కోడి గుడ్లతో యువత వెకిలి చేష్టల తో హోలీ పండగ జరుపకూడదని కోరుతూ...హోలీ పండగ విశిష్టత ను భవి తరాలకు అందించే సంప్రదాయ సహజసిద్ధమైన రంగులతో కుటుంభ సమేతంగా రంగులు తో హోలీ పండగ జరుపుకొని ప్రతి కుంటుంభం రంగుల హరివిల్లుగా విరజిల్లాలల్ని ప్రకృతి ప్రేమికులు వైద్యులు కోరుతున్నారు..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో హోలీ పండగ సమయంలో ఎక్కవగా కనిపించే సహజ సిద్ధమైన పువ్వులు మోదుగ పువ్వులు.. గతంలో పెద్దలు ఈ పువ్వులతో రంగులను తయారు చేసుకుని ఊరు వడ కుటుంభ సమేతంగా హోలీ జరుపుకునే వారు.కాలక్రమేణా రసాయన రంగులు వాడకం పెరిగి సహజ రంగుల తయారీ మరిచిపోయారు. దాంతో ఆరోగ్య సమస్యలు చెర్మ వ్యాధులు పెరుతున్నాయని, ముక్యంగా పిల్లలు అనారోగ్యానికి గూరవుతున్నారని వైద్యులు సూచిస్తున్నారు..ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం సహజ రంగులను తయారు చేస్తు సంతోషకరమైన హోలీ జరుపుకుంటున్నారు..కొన్ని పాఠశాలల్లో హోలికి కొన్ని రోజుల ముందు నుండే పువ్వులతో రంగుల తయారీ పై పిల్లలకు అవగాహనా కల్పిస్తూ వారితో ప్రకృతి సహజంగా దొరికే మోదుగు పువ్వులతో రంగులను తయారు చేయిస్తున్నారు...కొన్ని కుటుంబాలు కూడా స్వాతహగా సహజ రంగులు తయారు చేసుకొని హోలీ జరుపుకుంటున్నారు...యువత హోలీ పండగను సాంప్రదాయ పద్దతిలో మీ కుటుంబంతో సహజ రంగులతో జరుపుకొని భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు గా నిలవాలని కోరారు...ముక్యంగా హోలీ పండగ విశిష్టతాను భవిషత్ తరాలకు అందించాలని ప్రకృతి సహజంగా దొరికే పువ్వులతో రంగులు తయారు చేసుకుని హోలీ పండగను ఆహ్లాదంగా జరుపుకోవాలని ప్రకృతి ప్రేమికులు, వైద్యులు కోరుకుంటున్నారు...ప్రతి పండగకి ప్రకృతి తో సంబంధం ఉంటుంది... ఆ పండగని ప్రకృతిసహజంగానే జరుపుకుందాం అందరం హోలీ పండగను సహజ రంగులతో జరుపుకుందాం ఆరోగ్యంగా ఉందాం.

## ఫీజుల బకాయిలు..
## స్కాలర్ షిప్‌లు వెంటనే చెల్లించాలి

**మార్చు 6న రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు బహిష్కరణ..కలెక్టరేట్ ముట్టడి**

**జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపు**

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని 16 లక్షల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజులు - స్కాలర్ షిప్ ల బకాయిలు చెల్లించాలని ఈనెల 6న రాష్ట్రవ్యాప్తంగా తరగతిలో బహిష్కరించి కలెక్టరేట్లో, ఆర్డీవో, ఎంఆర్ఓ ఆఫీస్ ల వద్ద ప్రదర్శనలు చేయాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు.సోమవారం బషీర బాఘ్ ప్రెస్ క్లబ్ లో 18 బీసీ సంఘాల సమావేశం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగిళ్ళ సతీష్, అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. వవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు 8వేల కోట్లుకు వెయ్యి కోట్లు కూడా ఇవ్వలేదు. అన్ని స్కీములకు - కాంట్రాక్టుకు వేల కోట్లు ఇస్తూ చదువుకునే విద్యార్థులకు మాత్రం ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 50 ఏళ్ల చరిత్రలో స్కాలర్షిప్ చరిత్రలో గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత దారుణంగా ఇవ్వకుండా అన్యాయం చేయలేదు. ఇది ప్రభుత్వం ఫెయిల్ ర్ అయినట్లు ప్రజలు భావిస్తున్నారని అన్నారు.ఈ ఫీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఇది పరిక్షల సీజన్ హాల్ టికెట్లు ఇవ్వకుండా ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు. ముఖ్యమైన స్కాలర్ షిప్ , ఫీజు బకాయిలు, స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ సమావేశంలో పగిళ్ళ సతీష్, నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, మోడీ రాందేవ్, కిషోర్ యాదవ్, నిఖిల్ పటేల్, లవాకుమార్, అంజి గౌడ్, నరేష్ గౌడ్, మేకల శ్రీనివాస్ యాదవ్ రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కూల్చివేతలపై సంజయ్ ఆగ్రహం

**నిజామాబాద్ :** హైదరాబాద్ నగరంలో హైడ్రా పేదల ఇళ్ళను కూల్చుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రధాని ఆవాస్ యోజన కింద 4 కోట్ల ఇళ్లను నిర్మిస్తే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కూల్చివేత ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. హైడ్రాకు పెద్దవాళ్ల ఇళ్లు కనిపించడం లేదని ఆరోపించారు. కేవలం పేదల ఇళ్లు మాత్రమే కూల్చుతున్నారని అన్నారు.కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ, బఫర్ జోన్లో, ఎఫ్టీఎల్లో ఉన్న ఎన్ని ఇళ్లను కూల్చివేశారో లెక్కలు తీయడానికి సిద్ధమా అని సవాల్ చేశారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలో భూదాన్ పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హిందూ సమాజం జాగృతం కావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. హిందువులు రోడ్ల మీదకు వచ్చి కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల మెడలు వంచాల్సిందేనని అన్నారు. ఇంకా ఎన్ని రోజులు ఇలాంటి దాడులను భరిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం బొట్టు పెట్టుకుని దేవుడిని మొక్కడంతో సరిపోదని అన్నారు. దేవాలయాలపై దాడులు జరిగినప్పుడు స్పందించని వాడు హిందువే కాదని బండి సంజయ్ అన్నారు.ముత్యాలమ్మ గుడి మీద దాడి చేసినా, మరే గుడిపై దాడి చేసినా స్పందించేది బజరంగ్ దళ్, హిందూవాహిని, హిందూ సంస్థలు, బీజేపీ మాత్రమే అన్నారు. కానీ సామాన్య హిందూ సమాజం ఇలాంటి దాడులను ఖండించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాన్సువాడలో అమాయకులైన హిందూ యువకులను అరెస్టు చేసి జైల్లో పెడితే వారి కుటుంబాలు కన్నీళ్లు పెడుతున్నాయని అన్నారు.చాంద్రాయణగుట్టలో చారిత్రాత్మక హనుమాన్ దేవాలయంపై దాడి జరిగితే కూడా హిందువులు బయటకు రావడం లేదని అన్నారు. ఇదేం పద్ధతి... హిందూ సమాజం ఇలాంటి దాడులను ఇంకా ఎన్నాళ్లు భరిస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని అన్నారు. తాను ఇతర ప్రార్థనాలయాల గురించి మాట్లాడటం లేదని, కానీ హిందువుగా తమ దేవాలయంపై దాడి జరుగుతుంటే ప్రశ్నిస్తున్నానని అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలోని హిందూ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారి అర్థం చేసుకోవాలని, దేవాలయాలపై దాడులు జరుగుతుంటే స్పందించాలని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అన్ని పార్టీల జెండాలు పక్కన పెట్టి కేవలం కాషాయ జెండాను పట్టుకుని కొట్లాడుదామని పిలుపునిచ్చారు. బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని అన్నారు.

## హైడ్రా కూల్చివేతలపై సంజయ్ ఆగ్రహం



**నిజామాబాద్ :** హైదరాబాద్ నగరంలో హైడ్రా పేదల ఇళ్ళను కూల్చుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రధాని ఆవాస్ యోజన కింద 4 కోట్ల ఇళ్లను నిర్మిస్తే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కూల్చివేత ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. హైడ్రాకు పెద్దవాళ్ల ఇళ్లు కనిపించడం లేదని ఆరోపించారు. కేవలం పేదల ఇళ్లు మాత్రమే కూల్చుతున్నారని అన్నారు.కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ, బఫర్ జోన్లో, ఎఫ్టీఎల్లో ఉన్న ఎన్ని ఇళ్లను కూల్చివేశారో లెక్కలు తీయడానికి సిద్ధమా అని సవాల్ చేశారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలో భూదాన్ పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హిందూ సమాజం జాగృతం కావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. హిందువులు రోడ్ల మీదకు వచ్చి కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల మెడలు వంచాల్సిందేనని అన్నారు. ఇంకా ఎన్ని రోజులు ఇలాంటి దాడులను భరిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం బొట్టు పెట్టుకుని దేవుడిని మొక్కడంతో సరిపోదని అన్నారు. దేవాలయాలపై దాడులు జరిగినప్పుడు స్పందించని వాడు హిందువే కాదని బండి సంజయ్ అన్నారు.ముత్యాలమ్మ గుడి మీద దాడి చేసినా, మరే గుడిపై దాడి చేసినా స్పందించేది బజరంగ్ దళ్, హిందూవాహిని, హిందూ సంస్థలు, బీజేపీ మాత్రమే అన్నారు. కానీ సామాన్య హిందూ సమాజం ఇలాంటి దాడులను ఖండించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాన్సువాడలో అమాయకులైన హిందూ యువకులను అరెస్టు చేసి జైల్లో పెడితే వారి కుటుంబాలు కన్నీళ్లు పెడుతున్నాయని అన్నారు.చాంద్రాయణగుట్టలో చారిత్రాత్మక హనుమాన్ దేవాలయంపై దాడి జరిగితే కూడా హిందువులు బయటకు రావడం లేదని అన్నారు. ఇదేం పద్ధతి... హిందూ సమాజం ఇలాంటి దాడులను ఇంకా ఎన్నాళ్లు భరిస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని అన్నారు. తాను ఇతర ప్రార్థనాలయాల గురించి మాట్లాడటం లేదని, కానీ హిందువుగా తమ దేవాలయంపై దాడి జరుగుతుంటే ప్రశ్నిస్తున్నానని అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలోని హిందూ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారి అర్థం చేసుకోవాలని, దేవాలయాలపై దాడులు జరుగుతుంటే స్పందించాలని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అన్ని పార్టీల జెండాలు పక్కన పెట్టి కేవలం కాషాయ జెండాను పట్టుకుని కొట్లాడుదామని పిలుపునిచ్చారు. బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని అన్నారు.

## బిజినెస్

### భారత్ నుంచి 180కి పైగా విమానాలు రద్దు



ఇజ్రాయిల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై యుద్ధం ప్రకటించడంతో పశ్చిమ ఆసియా గగనతలం అల్లకల్లోలంగా మారింది. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు పెరగడంతో శనివారం ఒక్కరోజే భారత్ నుంచి పశ్చిమ ఆసియా దేశాలకు వెళ్లాల్సిన సుమారు 180కి పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. గగనతలం మూసివేత, భద్రతా కారణాల దృష్ట్యా భారతీయ విమానయాన సంస్థలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. దేశీయ విమానయాన దిగ్గజాలు తమ సర్వీసులను పెద్ద ఎత్తున నిలిపివేశాయని తెలుస్తోంది. ఇండిగో అత్యధికంగా సుమారు 72 విమానాలను రద్దు చేసింది. ఇరాన్ మీదుగా గగనతల ఆంక్షలు ఉండటంతో అర్ధరాత్రి వరకు అన్ని సర్వీసులను నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. ఎయిర్ ఇండియా దాదాపు 31 సర్వీసులను రద్దు చేసింది. దుబారు, దోహా, రియాద్, జెద్దా వంటి నగరాలకు వెళ్లాల్సిన విమానాలు ఇందులో ఉన్నాయి. గల్ఫ్ దేశాలకు ప్రధాన ఆపరేటర్ అయిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పశ్చిమ దిశగా వెళ్లే అన్ని అంతర్జాతీయ సర్వీసులను నిలిపివేసింది. రోజుకు సగటున 110 సర్వీసులు నడిపే ఈ సంస్థ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. దుబారు, షార్జా వంటి నగరాలకు వెళ్లే విమానాలు ఈ యుద్ధ ప్రభావానికి లోనయ్యాయని, పలు సర్వీసులు రద్దయ్యాయని స్పైస్‌జెట్ వెల్లడించింది.

### ఎస్‌బిఐ యోనో యాప్ బ్లాక్ అవుతుందంటూ నకిలీ ప్రచారం




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యోనో యాప్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ఓ నకిలీ సందేశం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆధార్ వివరాలు అప్‌డేట్ చేయకపోతే మీ యోనో యాప్ బ్లాక్ అవుతుందని ఈ మెసేజ్‌లో హెచ్చరిస్తున్నారు. అయితే, ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇదొక మోసపూరిత సందేశమని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవడానికి ఓ ఏపీకే ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి, ఇన్‌స్టాల్ చేసుకోవాలని సైబర్ నేరగాళ్లు ఈ సందేశంలో కోరుతున్నారు. దీని ద్వారా వినియోగదారుల వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు తస్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది ఒకరకమైన ఫిషింగ్ స్కామ్ అని అధికారులు హెచ్చరిస్తున్నారు. వినియోగదారులను భయపెట్టి, వారి నుంచి సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడమే ఈ మోసం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. తాము ఎప్పుడూ కూడా ఈ-మెయిల్స్ లేదా ఎస్‌ఎంఎస్‌ల ద్వారా వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు అడగమని, అలాగే ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోమని కోరమని ఎస్బీఐ పలుమార్లు స్పష్టం చేసింది. వినియోగదారులు ఇలాంటి మోసపూరిత సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. యోనో యాప్‌ను కేవలం గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ వంటి అధికారిక మాధ్యమాల నుంచే డౌన్‌లోడ్ లేదా అప్‌డేట్ చేసుకోవాలని తెలిపింది. ఇలాంటి అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఒక్కరోజే రూ.25000 పెరిగిన వెండి,
# బంగారం ధరలకు రెక్కలు



పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో బంగారం ముడిపడి ఉంది. అంతే కాదు పెట్టుబడి పెట్టే వారు సైతం బంగారం సురక్షితమైన మార్గంగా చూస్తున్నారు. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండడం చాలా ముఖ్యం. గత కొద్ది నెలల నుంచి బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా పెరుగుతున్నాయి. ఇటీవల కాస్త తగ్గినట్లు కనిపించినా అమెరికా- ఇరాన్- ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు పసిడి ధరలను అమాంతం పెంచేశాయి. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ క్షిపణులతో విరుచుకపడడం, ఊహించని విధంగా ఇరాన్ ప్రతిదాడులు చేయడం ఇప్పుడు ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. దీంతో బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. తులం బంగారం రేటు ఏకంగా రూ.7 వేల పైన పెరిగింది. అలాగే కిలో వెండి రేటు ఒక్కరోజే రూ.25000 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు ఒక్కరోజే 100 డాలర్ల పైన పెరిగింది. దీంతో ఔన్స్ గోల్డ్ రేటు 5278 డాలర్ల పైకి చేరి ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు ఒక్కరోజే 7.59 శాతం పెరిగింది. దీంతో ఔన్స్ వెండి రేటు 93.72 డాలర్ల పైకి చేరుకుంది. అమెరికా-ఇరాన్ యుద్ధం, ఇజ్రాయెల్ ఎంట్రీ వంటి కారణాలు బంగారం ధరలు పెరిగేందుకు కారణమయ్యాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు దేశీయ మార్కెట్ పై ప్రభావం చూపించాయి. హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఈరోజు 24 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు ఏకంగా రూ.7140 మేర పెరిగింది. దీంతో తులం బంగారం ధర రూ. 1,68,710 వద్దకు చేరుంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములపై రూ. 6,550 మేర పెరిగింది. దీంతో తులం రేటు రూ.1,54,650 వద్దకు చేరుకుంది. బంగారంతో పాటు వెండి రేటు సైతం భారీగా పెరిగింది. గత రెండు రోజులు స్థిరంగా కొనసాగుతూ వచ్చిన వెండిపై ఇరాన్-అమెరికా దాడులు ప్రభావం చూపించాయి. దీంతో ఒక్కరోజే కిలో వెండి రేటు రూ.25000 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ. 3,20,000 వద్దకు చేరుకుంది.

## ప్రాసెసింగ్ ఫీజూ తక్కువే.. 8.75 శాతం వడ్డీకే లోన్




వివిధ ఆర్థిక అవసరాలకు చాలా మంది బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకుంటున్నారు. బ్యాంకులు సైతం మెరుగైన క్రెడిట్ స్కోరు (750 పైన) ఉన్న వారికి తక్కువ వడ్డీ రేట్లకే ఈ రుణాలను ఇస్తున్నాయి. ఆన్‌లైన్లో కూడా వీటి కోసం అప్లై చేయవచ్చు. బ్యాంకులు కొన్ని సందర్భాల్లో పరిమిత కాలానికి స్పెషల్ వడ్డీ రేట్లను అందిస్తుంటాయి. అంటువంటి ఆఫర్ సమయాల్లో లోన్ కోసం దరఖాస్తు చేసుకుంటే తక్కువ వడ్డీ రేటుతో రుణాన్ని పొందవచ్చు. పేరున్న ప్రముఖ కంపెనీల్లో పని చేసే వారికి పర్సనల్ లోన్లపై వివిధ బ్యాంకులు తక్కువ వడ్డీ రేట్లు వసూలు చేస్తుంటాయి. అందుకే లోన్ కోసం దరఖాస్తు చేసే ముందు వివిధ బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్లను, ప్రాసెసింగ్ ఫీజులను సరిపోల్చి చూసుకోవాలి. వ్యక్తిగత రుణాలపై వివిధ బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్లు తెలుసుకుంటే తక్కువ వడ్డీ వసూలు చేసే బ్యాంకులో లోన్ తీసుకోవచ్చు. ప్రస్తుతం అన్ని బ్యాంకుల్లోకెల్ల బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంక్ అత్యల్ప వడ్డీ రేటు ఆఫర్ చేస్తున్నాయి. ఈ రెండు బ్యాంకుల్లో పర్సనల్ లోన్ వడ్డీ రేట్లు 8.75 శాతం నుంచే మొదలవుతున్నాయి. అలాగే ఇందులో ప్రాసెసింగ్ ఫీజు సైతం 1 శాతం వరకే ఉంది. మంచి క్రెడిట్ స్కోర్ ఉన్న వారు కనిష్ఠ వడ్డీ రేటుకే లోన్ పొందవచ్చు. యాక్సిస్ బ్యాంకులో పర్సనల్ లోన్ వడ్డీ రేట్లు 9.50 శాతం నుంచి మొదలవుతున్నాయి. ఇందులో ప్రాసెసింగ్ ఫీజు 2 శాతం వరకు ఉంటుంది.పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో వడ్డీ రేటు 9.60 శాతం నుంచి ప్రారంభమవుతుండాగ ప్రాసెసింగ్ ఫీజు 1 శాతం వరకు ఉంది.సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వడ్డీ రేటు 9.65 శాతం నుంచి మొదలవగా 1 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీజు ఉంది. కెనరా బ్యాంకులో వడ్డీ రేటు 9.70 శాతం నుంచి మొదలవగా ప్రాసెసింగ్ ఫీజు 0.5 శాతంగా ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో వడ్డీ రేటు 9.95 శాతం నుంచి వడ్డీ మొదలవుతుండగా ప్రాసెసింగ్ ఫీజు 2 శాతం వరకు ఉంటుంది. యూకో బ్యాంకులో వడ్డీ రేటు 9.95 శాతం నుంచి ప్రారంభమవుతుండగా ప్రాసెసింగ్ ఫీజు 1 శాతం వరకు ఉంది.

## ఒలింపిక్ విజేత కలకు అడ్డుపడుతున్న యుద్ధం..
# భారత బృందానికి సారథి అతడే.!



పశ్చిమాసియాలో యుద్ధం ప్రభావంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధు కీలక టోర్నీకి దూరం కానుంది. ఇరాన్ క్షిపణుల దాడులతో వణికిపోతున్న దుబాయ్‌కు విమాన రాకపోకలు నిలిచిపోయన నేపథ్యంలో ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో సింధు ఆడడంపై సందేహాలు నెలకొలన్నాయి. ఈ ఏడాదైన టైటిల్‌లో మురవాలనుకున్న తెలుగు తేజం కలలు కల్లలయ్యేలా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో భారత బృందానికి లక్ష్య సేన్ సారథ్యం వహించే అవకాశముంది. బ్యాడ్మింటన్ ఆటలో ఆల్ ఇంగ్లండ్ టోర్నమెంట్ చాలా ప్రసిద్ధి. ఈసారి బర్మింగ్‌హమ్ వేదికగా మార్చి 3వ తేదీ నుంచి ఈ సూపర్ 1000 టోర్నీ ప్రారంభమవ్వనుంది. మంగళవారం నుంచే ఈవెంట్ షురూ కానున్నందున భారత బృందంలోని పలువురు ఇంగ్లండ్ చేరుకున్నారు. పురుషుల సింగిల్స్ స్టార్ లక్ష్య సేన్, ఆయుష్ శెట్టి.. డబుల్స్ ద్వయం సాత్విక్ -- చిరాగ్.. మిక్స్‌డ్ డబుల్స్ ప్లేయర్లు ధ్రువ్ కపిల, తనీశ క్రాస్టో.. రోహన్ కపూర్, రుత్విక శివాని గడ్డెలు కొందరు ఇతర మార్గాల్లో(ఆఫ్రికా, సింగపూర్ మీదుగా) బర్మింగ్‌హమ్‌లో దిగారు. సింధు మాత్రం కోచ్ ఇర్వన్‌స్యాహ్ అది ప్రటమాన్ సహా దుబాయ్‌లో చిక్కుకుపోయింది. గల్ఫ్‌లో యుద్ధం తీవ్రతతో నెలకొలన్న పరిస్థితుల వల్ల తాము సురక్షిత ప్రదేశంలో ఉన్నామని, ఇక్కడ భయానక పరిస్థితులు ఉన్నాయని ఆమె ఎక్స్ పోస్ట్‌తో తాను దుబాయ్‌లోనే ఉండిపోయాననే విషయాన్ని పంచుకుంది. ఇరాన్ క్షిపణుల దాడుల కారణంగా దుబాయ్ గగనతలాన్ని మూసేయడంతో విమాన రాకపోకలు నిలిచిపోయాయి. దాంతో.. తెలుగు తేజం ఆల్ ఇంగ్లండ్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఇంగ్లండ్‌కు వెళ్లలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య దుబాయ్‌లోని పరిస్థితులను క్షుణ్ణంగా గమనిస్తోంది. సింధు సహ అక్కడ చిక్కుకుపోయిన క్రీడాకారులను ఇతర మార్గాల్లో సురక్షింతగా తరలించేందుకు ప్రయత్నిస్తోంది. తొలి రౌండ్‌లో థాయ్‌లాండ్ షట్లర్ సుపానిద కటేథోంగ్‌తో సింధు తలపడాల్సింది. కానీ, ప్రస్తుతం తను టోర్నీ సమయానికి ఇంగ్లండ్ చేరకుంటుందా? అంటే.. ఔనని కచ్చితంగా చెప్పలేం.

**ఆ ఇద్దరే విజేతలు..**

ఇప్పటివరకూ ప్రకాశ్ పదుకొనే(1980లో), పుల్లెల గోపిచంద్(2001లో).. ఈ ఇద్దరు మాత్రమే ఆల్ ఇంగ్లండ్ టోర్నమెంట్‌లో ఛాంపియన్‌గా నిలిచారు. ఆ తర్వాత సైనా నెహ్వాల్(2015లో), లక్ష్య సేన్(2022లో) టైటిల్‌కు చేరువగా వచ్చినప్పటికీ రన్నరప్‌గా వెనుదిరిగారు.

### అచ్చం కోహ్లీని తలపించిన శాంసన్.. ఒక్క ఇన్నింగ్స్‌తో ఇరువురికి న్యాయం..!

క్వార్టర్ ఫైనల్ లాంటి మ్యాచ్‌లో ఓపెనర్ సంజూ శాంసన్ శివాలెత్తిన తీరుపై మాజీ ఆటగాళు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈడెన్ గార్డెన్స్‌లో విధ్వంసక ఆటతో చివరిదాకా నిలబడి భారత్‌ను గెలిపించిన హీరో సంజూను ఆకాశానికెత్తేస్తున్నారు. మాజీ పేసర్ ఇర్ఫాన్ పఠాన్ సైతం శాంసన్‌ను ఎంతో మెచ్చుకున్నాడు. భారీ ఛేదనలో ఆరంభంలోనే రెండు వికెట్లు పడినా.. అదరక బెదరక చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన శాంసన్ తన ఆటతో విరాట్ కోహ్లీని గుర్తు చేశాడని ఇర్ఫాన్ పేర్కొన్నాడు. చావోరేవో పోరులో భారత జట్టును గట్టెక్కించిన సంజూ శాంసన్ ఒక్కసారిగా నెట్టింట సెన్సేషన్‌గా మారిపోయాడు. వరల్డ్‌కప్‌లో లీగ్ దశలో బెంచ్‌కే పరిమితమైన ఈ కేరళ బ్యాటర్.. కీలక మ్యాచ్‌లో తన సత్తా చాటాడు. ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్ బౌలర్లను ఉతికేసి అజేయ అర్ధ శతకంతో భారత్‌ను సెమీస్‌కు తీసుకెళ్లాడు. 196 పరుగుల ఛేదనలో శాంసన్ ఖతర్నాక్ ఇన్నింగ్స్‌తో విరాట్ కోహ్లీని తలపించాడని ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. 'ఈడెన్ గార్డెన్స్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో సంజూ శాంసన్ తన సామర్థ్యానికి న్యాయం చేశాడు. విన్నింగ్ షాట్ కొట్టిన తర్వాత అతడు మైదానంలోనే కూలబడి..ఆకాశంకేసి చూస్తూ చేసుకున్న సెలబ్రేషన్ అతడెంత గొప్పవాడో చాటింది. మనం చాలాసార్లు శాంసన్ బ్యాటింగ్ గురించి మాట్లాడుకున్నాం. ఈసారి అతడు 20 ఓవర్లు వికెట్ కాపాడకుంటూ విధ్వంసరచన చేవాడు. ఇది అతడి పిట్‌నెస్‌కు నిదర్శనం. నువ్వు మ్యాచ్‌ను ముగించిన తీరు మాకు.. విరాట్ కోహ్లీని గుర్తు చేసింది. పవర్ ప్లేలో అతడు.. 20, 25, 28 పరుగుల వద్ద ఉన్నప్పుడు గేర్ మార్చి బౌండరీలు రాబట్టిన తీరును ఆతృతగా గమనించాను. దాదాపు 200ల లక్ష్యాన్ని ఛేదిస్తున్నప్పుడు మాస్టర్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంటుంది. కొన్నేళుగా విరాట్ కోహ్లీ నుంచి మనం అలాంటి ఆటే చూశాం.

## స్పోర్ట్స్

### అదే జరిగితే భారత్‌కు చుక్కెదురే!



టీ20 ప్రపంచకప్ 2026 తుది దశకు చేరింది. తొలి సెమీఫైనల్లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్.. రెండో సెమీఫైనల్లో భారత్-ఇంగ్లండ్ అమీతుమీ తేల్చుకుంటాయి. తొలి సెమీస్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా మార్చి 4వ తేదీ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. రెండో సెమీఫైనల్ ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా రాత్రి 7 గంటలకే మొదలవుతుంది. ఈ మ్యాచ్‌లకు వరుణుడు నుంచి ఎలాంటి ముప్పు లేనప్పటికీ.. ఏదైనా కారణం? చేత రద్దైతే పరిస్థితి ఏంటని అభిమానులు చర్చించుకుంటున్నారు. వాస్తవానికి ఈ నాకౌట్ మ్యాచ్‌లకు ఐసీసీ రిజర్వ్ డే కేటాయించింది. షెడ్యూలైన రోజు మ్యాచ్ జరుగకపోయినా లేక పాక్షికంగా జరిగి ఆగిపోయినా, ఆగిన చోటి నుంచి మరుసటి రోజు మ్యాచ్‌ను కొనసాగిస్తారు. ఒకవేళ రిజర్వ్ డేలో కూడా మ్యాచ్ సాధ్యపడకపోతే మాత్రం సూపర్-8 దశలో మెరుగైన ఫలితాలు సాధించిన జట్టు ఫైనల్స్‌కు చేరుకుంటుంది. ఈ లెక్కన తొలి సెమీఫైనల్ ఏ కారణంగా అయినా రద్దైతే, సూపర్-8లో గ్రూప్-1 టాపర్‌గా ఉన్న సౌతాఫ్రికా ఫైనల్‌కు వెళ్తుంది. న్యూజిలాండ్ ఇంటిముఖం పడుతుంది. రెండో సెమీఫైనల్ ఏ కారణంగా అయినా రద్దైతే, సూపర్-8లో గ్రూప్-2 టాపర్‌గా ఉన్న ఇంగ్లండ్ ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. టీమిండియా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. కాబట్టి, ఏ కారణంగా కూడా సెమీస్ రద్దు కాకూడదని ప్రతి భారతీయుడు కోరుకుంటున్నాడు.




# 'పోలీస్ కంప్లైంట్' నుంచి మెలోడియస్ సాంగ్ విడుదల

సౌత్ ఇండియన్ టాలెంటెడ్ నటి వరలక్ష్మి శరత్ కుమార్ మరియు వెర్సటైల్ యాక్టర్ నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'పోలీస్ కంప్లైంట్'. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుండి "ప్రేమ ఓ ప్రేమ" అనే బ్యూటిఫుల్ మెలోడియస్ సాంగ్‌ను సీనియర్ జర్నలిస్టు ప్రభు లాంచ్ చేశారు.

**యూత్‌ను ఆకట్టుకునే 'ప్రేమ ఓ ప్రేమ'**

వరలక్ష్మి శరత్ కుమార్ -- నవీన్ చంద్ర జంటపై చిత్రీకరించిన ఈ ప్రేమ గీతం అన్విక ఆడియోస్ ద్వారా విడుదలైంది. ఈ పాటకు సుధాకర్ మారియో అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. "ఈ పాట యూత్‌కు బాగా నచ్చుతుందని, ట్రెండింగ్ హిట్ సాంగ్స్‌లో ఇది కూడా ఒకటిగా నిలుస్తుందని" ధీమా వ్యక్తం చేశారు.

**52 మంది సీనియర్ నటులతో భారీ యాక్షన్ థ్రిల్లర్**

అవుట్ అండ్ అవుట్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సుమారు 52 మంది సీనియర్ ఆర్టిస్టులు నటించడం విశేషం. ముఖ్యంగా వరలక్ష్మి శరత్ కుమార్, నవీన్ చంద్ర, రాగిణి ద్వివేదిల పాత్రలు వారి గత చిత్రాలకు భిన్నంగా, పవర్‌ఫుల్‌గా ఉంటాయని చిత్ర బృందం తెలిపింది. ఎస్.ఎన్. హరీష్ సినిమాటోగ్రఫీ, డ్రాగన్ ప్రకాష్--రవితేజ అందించిన ఫైట్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

**త్వరలోనే ప్రేక్షకుల ముందుకు..**

యాక్షన్, కామెడీ, రొమాన్స్ మరియు హారర్ అంశాల కలయికతో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారు.

నటీనటులు: వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర, కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, ఆదిత్య ఓం, రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, పృథ్వి, శరత్ లోహితశ్వ, జెమినీ సురేష్ తదితరులు.




# ఇందులో ప్రతి పాత్ర కూడా చాలా అర్థవంతంగా ఉంటుంది

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం 'సరస్వతి'. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ మూవీలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించగా.. ఇందులో వరలక్ష్మి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకి విచ్చేసిన స్వప్న దత్ గారికి నందిని గారికి సిమ్రన్ గారికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. బాలయ్య గారికి నాని గారికి, అడివి శేష్ గారికి, ష్ సమంత గారికి, నయనతార గారికి, గోపి గారికి, బన్నీ వాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమాలో పనిచేసిన టెక్నీషియన్స్, నటీనటులకు పేరుపేరునా కృతజ్ఞతలు. తమన్ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. మా నటీనటులు లేకపోతే సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది .ప్రకాష్ రాజ్ గారు, ప్రియమణి గారు నా విజన్ ని మరో స్థాయికి తీసుకువెళ్లారు. తమ పాత్రలకు ప్రాణం పోశారు. ఇందులో ప్రతి పాత్ర కూడా చాలా అర్థవంతంగా ఉంటుంది. మా సినిమాకి వెన్నుముకగా నిలిచిన ఈటీవీ యాజమాన్యానికి కృతజ్ఞతలు. పూజ చాలా కంట్రోల్ గా చేసింది. ఈ సినిమాతో మా నాన్నగారి ని గర్వపడేలా చేస్తానని నమ్ముతున్నాను. రాధిక గారి సపోర్ట్ ని మర్చిపోలేను. ఫ్యామిలీ అందరికీ థాంక్యు. మా ఆయన నిక్ సపోర్ట్ తోనే ఈ జర్నీ స్టార్ట్ అయ్యింది. ఆయన ప్రతి అడుగులో ఎంతగానో ప్రోత్సహించారు. హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ నిక్. ఈ సందర్భంగా ప్రవీణ్ కి థాంక్యూ చెప్పాలి. తన కారణంగా డైరెక్షన్ స్టార్ట్ చేశాను. స్త్రీలని గౌరవించడం మనందరి కర్తవ్యం. అలాంటి మంచి సందేశం ఉన్న సినిమా ఇది. సోషల్ మెసేజ్ తో పాటు ఎంగేజింగ్ గా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు కూడా నాకు చాలా గొప్ప ప్రేమ అభిమానాన్ని ఇచ్చారు.



# హృతిక్ వల్లే సినిమా వెనక్కి వెళ్లిందా?

'హృతిక్ రోషన్'కి ఇండియా వ్యాప్తంగా గుర్తింపును తీసుకువచ్చిన చిత్రాలలో క్రిష్ సిరీస్ ప్రథమ స్థానంలో ఉంటుంది. ఇప్పటివరకు ఈ సిరీస్ నుండి మొత్తం మూడు సినిమాలు వచ్చాయి. అందులో మొదటి రెండు అద్భుతమైన విజయాలను అందుకున్నాయి. మూడవ సినిమా భారీ విజయాన్ని అందుకోకపోయినా ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. క్రిష్ 3 విడుదల అయిన తర్వాత నుండే హృతిక్ 'క్రిష్ 4'పై చాలా కాన్సన్ట్రేషన్ పెట్టాడు అని, త్వరలోనే ఈ సినిమాను స్టార్ట్ చేస్తాడు అని అనేక సార్లు వార్తలు వచ్చాయి. కానీ ఈ సినిమాను మాత్రం మొదలు పెట్టలేదు. ఎట్టకేలకు కొన్ని రోజుల క్రితం ఈ సినిమా స్టార్ట్ కాబోతున్నట్లు పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. దానితో ఈసారైనా ఈ సినిమా స్టార్ట్ అవుతుంది అని చాలామంది అనుకున్నారు. కానీ ప్రస్తుతానికి ఈ సినిమా పనులను పక్కనపెట్టి ఓ సౌత్ ప్రొడక్షన్ హౌస్లో సినిమా చేయడానికి ఈ నటుడు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. కేజీఎఫ్, కాంతారా, సలార్ వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ బ్యానర్లో ఓ సినిమాకు ఈ హీరో కమిట్ అయినట్లు, క్రిష్ 4 సినిమాకు సంబంధించిన కథ ఇంకా ఫైనల్ కాలేదు అని, దానితో సౌత్ బ్యానర్లో ఓ సినిమా చేసి ఆ తర్వాత క్రిష్ 4ను స్టార్ట్ చేసే ఆలోచనలో హృతిక్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మరి ఈ బాలీవుడ్ నటుడు నెక్స్ట్ ఏ మూవీతో ప్రేక్షకులను పలకరిస్తారో చూడాలి. హృతిక్ కొంతకాలం క్రితమే వార్ 2 అనే చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ కూడా నటించాడు. భారీ అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకోవడంలో విఫలమైంది.



# ఆ చెత్త వార్తల వెనుక పెద్ద కుట్రే ఉంది

సినిమా ఇండస్ట్రీలో దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న నటి అదితి రావు హైదరీ, ప్రస్తుతం సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద జరుగుతున్న దాడిపై వినూత్నంగా స్పందించారు. కేవలం నటన మీద మాత్రమే దృష్టి పెట్టే అదితి, ఈసారి పరిశ్రమలోని టాక్సిక్ కల్చర్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సోషల్ మీడియాలో సెలబ్రిటీల గురించి వచ్చే వార్తల్లో చాలా వరకు డబ్బులు ఇచ్చి చేయించే దుష్ప్రచారం చేయాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరో కావాలని ఒక ఎజెండాతో తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్నారని, అవి చూసినప్పుడు తనకు చాలా ఆశ్చర్యంగా ఉంటుందని ఆమె చెప్పారు. "నా గురించి కూడా కొన్నిసార్లు చెత్త వార్తలు వస్తుంటాయి. కానీ వాటి వెనుక ఏదో ఒక ఉద్దేశం ఉంటుందని నాకు తెలుసు, అందుకే వాటిని లైట్ తీసుకుంటాను. నన్ను తొక్కేయాలని చూసినా పట్టించుకోలేదు" అని ఆమె పేర్కొన్నారు. ఒకప్పుడు హీరో హీరోయిన్లు అంటే ప్రేక్షకులకు ఒక రకమైన ఆసక్తి, రహస్యం ఉండేవి. కానీ ఇప్పుడు డిజిటల్ విప్లవం వల్ల నటుల గురించి ప్రతి చిన్న విషయం బయట ఉండటంతో వారి చుట్టూ ఉండే ఆ మిస్టరీ మాయమైపోయిందని అదితి అభిప్రాయపడ్డారు. అతిగా సమాచారం అందుబాటులో ఉండటం కూడా ఒక భారం లాంటిదేనని ఆమె అన్నారు. విమర్శలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా ఎలా ఉండాలో అదితి తన తల్లి దగ్గర నేర్చుకున్నట్లు తెలిపింది "ఎవరైనా మన గురించి చెడుగా మాట్లాడుతున్నారంటే, ఆ సమస్య వారి వ్యక్తిత్వంలోనే ఉంది అని నా తల్లి ఎప్పుడూ చెబుతుంటారు. ఆ ఆలోచనే నన్ను ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుతుంది" అని అదితి తన మనసులోని మాటను పంచుకున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com